మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

విలేకరులు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి తెలుగు డైలీ
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాల వారిగా, మండలాల వారిగా విలేఖరులు కావలెను.
(అనుభవం గల వారికీ ప్రాధాన్యత)
ప్రజావాణి తెలుగు డైలీ
Ph:9440032006


| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 02.02.2026 | సంపుటి : 01 | సంచిక : 29 | పేజీలు : 08 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONDAY | 02.02.2026 | Volume : 01 | Issue : 29 | Pages : 08 | Cost : 2/- |





2లో

# సామాన్యులకు సున్నా

- సంపన్నుల కోసం హైస్పీడ్ సంస్కరణలు నిస్సారంగా..నిస్తేజంగా కేంద్ర బడ్జెట్
- రూ.53,47,315 కోట్లతో ప్రతిపాదన
- నిరుత్సాహపర్చిన నిర్మలమ్మ పద్దు
- వేతనజీవులకు దక్కని ఊరట
- వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఉపాధి సహా కీలక రంగాలన్నింటికీ నిధుల కోత

నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి సామాన్యులను వంచించింది. ఒకదాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ఆర్థిక సర్వే చేసిన హెచ్చరికలను సైతం బేఖాతరు చేసింది. కొద్దిమంది శత కోటీశ్వరుల కోసం యావత్తు దేశ ప్రయోజనాలను బలిపెట్టే ఉదారవాద ఆర్థిక సంస్కరణలను కొనసాగించింది. వరుసగా తొమ్మిదవసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో ఘనంగా చెప్పిన 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్' నిర్దాక్షిణ్యంగా సగటుజీవి పైనుండి దూసుకెళ్ళింది. ఫలితం రూ.53,47,315 కోట్ల బడ్జెట్ సామాన్యులకు 'సున్నా' చుట్టింది. కార్పొరేట్లకు, శత కోటీశ్వరులకు రాయితీలు, వరాల వర్షం కురిపించినప్పుడు గుర్తురాని ఆర్థిక క్రమశిక్షణ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, మధ్య తరగతి ప్రజానీకానికి, వెరసి దేశంలోని అసంఖ్యాక ప్రజానీకానికి ప్రయోజనాలు సమకూర్చాల్సి వచ్చినప్పుడు గుర్తుకు రావడం విచిత్రం! ఫలితంగా సామాన్యుడు కేంద్రంగా ఉన్న అన్ని రంగాల పథకాల్లోనూ ఆర్థిక కోతలు పడ్డాయి. చివరికి, మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయించే 'జెండర్ బడ్జెట్'కూ నిధుల కోత పెట్టడం మోడీ సర్కారు తీరుకు నిదర్శనం. దీంతో రానున్న రోజుల్లోనూ నిరుద్యోగం, అధికధరలు, జీవన వ్యయాలు పెరగడం, ఉపాధి కోత వంటి కష్టాలు తప్పవన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అలాగే తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ నిరాశ తప్పలేదు. ఎన్నిమార్లు కేంద్రమంత్రులు, ప్రధానిని కలిసి ప్రాజెక్టులు ఇవ్వాలని ప్రాధేయపడి, విజ్ఞప్తులు చేసినా ఉపయోగం లేకుండా పోయింది.

## స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు ఇడి క్లీన్‌చిట్



**అమరావతి , ఫిబ్రవరి 01:**స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎపి సిఎం చంద్రబాబుకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) క్లీన్ చిట్ ఇచ్చింది. రెండు రోజుల కిందట విశాఖపట్నంలోని పిఎంఎల్‌ఎ ప్రత్యేక కోర్టులో దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీటులో నిధుల మళ్లింపు, నేరపూరిత కార్యకలాపాల్లో చంద్రబాబు ప్రమేయం ఉన్నట్లు ఎటువంటి ఆధారాలు లభించలేదని ఇడి స్పష్టంగా పేర్కొంది. ఇడి దర్యాప్తులో భాగంగా మిగతా2లో...

## రాష్ట్రపతి భవన్‌లో అమృత్ ఉద్యాన్..

● ఈ నెల 3 నుంచి ప్రజలకు అందుబాటులో...

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 01:**ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్.. ప్రకృతి అందానికి కూడా పేరెన్నికగన్నది. ముఖ్యంగా ఇక్కడి మొఘల్ గార్డెన్స్, అందులోని పూల మొక్కలు, వాటి పూలు.. ఎంతగానో ఆకట్టుకుంటాయి. అయితే, అంత అందమైన ఇక్కడి ప్రకృతిని ఎప్పుడు పడితే అప్పుడు చూసేయడం కుదరదు. కానీ, ప్రతి ఏడాది కొంతకాలం పాటు సాధారణ ప్రజలకు సందర్శనకు అనుమతిస్తారు. ఈ ఏడాది కూడా అమృత్ ఉద్యాన్ పేరుతో సందర్శనకు అనుమతించనున్నారు. ఈ నెల 3 మంగళవారం నుంచి మార్చి 31 వరకు సందర్శకుల్ని గార్డెన్



లోపలికి అనుమతిస్తారు. ఢిల్లీలో కాలుష్యం ఎక్కువనే సంగతి తెలిసిందే. ఎప్పుడూ కాలుష్యంతో ఇబ్బందిపడే ప్రజలు.. రాష్ట్రపతి భవన్లో ఉన్న మొఘల్ గార్డెన్ పచ్చదనాన్ని, ప్రకృతిని చూసి పరవశించవచ్చు. మిగతా2లో...



## అంబటిపై దాడి.. ఏపీ హైకోర్టు సీరియస్

**అమరావతి ఫిబ్రవరి 01:** వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ నాయకుల దాడి పట్ల ఏపీ హైకోర్టు సీరియస్ అయ్యింది . అంబటి రాంబాబు భార్య విజయలక్ష్మి హైకోర్టులో వేసిన హౌస్ మోషన్ పిటిషన్‌ను కోర్టు విచారించింది. శాంతి భద్రతలు అదుపులోకి మిగతా2లో...

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై చిన్నచూపు: డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్ ఫిబ్రవరి 01:** ఎలక్ట్రానిక్స్ అంటే హైదరాబాద్.. అయినా నగరాన్ని విస్మరించారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన మీడియాతో మాట్లాడారు. " ఫార్మా రంగానికి హైదరాబాద్ ప్రసిద్ధి. కొవిడ్ సమయంలో కీలక ఔషధాలను ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ ఎగుమతి చేసింది. ఆడియో, వీడియో, గేమింగ్, మిగతా2లో...



## 12వ బడ్జెట్‌లోనూ తెలంగాణకు గుండు సున్నానే...

8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించినా..

తెలంగాణకు తీరని అన్యాయం: కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్ ఫిబ్రవరి 01:** కేంద్రంలోని బీజేపీ సర్కారుతో తెలంగాణకు గుండు సున్నానే దక్కిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం కేంద్ర బడ్జెట్‌పై ఎక్స్ వేదికలో స్పందించారు. పన్నెండేండ్లుగా తెలంగాణను మోసం చేయటం బీజేపీకి అలవాటుగా మారిందని పేర్కొన్నారు. కో-ఆపరేటివ్ ఫెడరలిజం మిగతా2లో...

## సుప్రీం అంటే మీరేనా?

మీ ఆదేశాలతోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందా?

నందినగర్‌లోని నివాసంలో కేసీఆర్‌ను నాలుగున్నర గంటలపాటు విచారించిన సిట్

ప్రశ్నలు సంధించిన ఆరుగురు అధికారులు

సిట్ సేకరించిన ఆధారాలతో ప్రశ్నలు.. ఎదురు ప్రశ్నించిన కేసీఆర్

విచారణ సమయంలో ఇంటిబయట ఉద్రిక్తత, కార్యకర్తల నిరసనలు



**హైదరాబాద్ ఫిబ్రవరి 01:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును సిట్ అధికారులు విచారించారు. ఆదివారం హైదరాబాద్‌లోని నందినగర్‌లో తన సొంత నివాసంలో ఆయన్ను నాలుగున్నర గంటల పాటు ప్రశ్నించారు. ఈ సమయంలో ఇంటి బయట వేలాది మంది కార్యకర్తల నిరసనలు, మిగతా2లో...



## ఏపీలో మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటిపై దాడి

**హైదరాబాద్ ఫిబ్రవరి 01:**ఏపీలోని ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత చోటుచేసుకున్నది. అంబటి రాంబాబు ఇంటిపై దాడి మరువకముందే తాజాగా ఇబ్రహీంపట్నంలో జోగి రమేశ్ ఇంటిపై దాడికి ప్రయత్నించారు. మిగతా2లో...

## రాష్ట్రంలో కుప్పకూలిన శాంతిభద్రతలు : వైఎస్ జగన్ మండిపాటు



**అమరావతి ఫిబ్రవరి 01:**ఏపీలో శాంతి భద్రతలు కుప్పకూలయ్యాయని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు. టీడీపీ మూకల దాడికి గురైన మాజీ మంత్రి విడుదల రజిని, మిగతా2లో...

## బలూచిస్థాన్‌లో దాడులు.. 125 మంది మృతి


2లో

## సిట్ అధికారులు చట్టాన్ని గౌరవించలేదు..

ప్రతి ప్రశ్నకు కేసీఆర్ కుండ బద్ధలు కొట్టినట్టు బదులిచ్చారు ..!




**హైదరాబాద్ ఫిబ్రవరి 01:**బీఆర్ఎస్ అధినేత కేసీర్ సిట్ విచారణపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. సిట్ అధికారులు చట్టాన్ని గౌరవించలేదని, అయినా సరే కేసీఆర్‌ను మిగతా2లో...

# సామాన్యులకు సున్నా

**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఫిబ్రవరి 01:** పోటీతత్వాన్ని పెంచడం ద్వారా ఆర్థికవృద్ధిని వేగవంతం చేయగలమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆకాంక్షలు నెరవేర్చడం, ప్రతి కుటుంబం సమాజం, ప్రాంతం వృద్ధికి వనరులు, అవకాశాలు పొందేలా చూడటం అనే మూడు 'కర్తవ్యాలు', బాధ్యతలతో బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ఆదివారం పార్లమెంట్‌లో 2026-27 ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్ ఆమె ప్రవేశపెట్టారు. ఆమె బడ్జెట్ ప్రసంగం ప్రారంభించగానే దేశంలోని స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. సెన్సెక్స్ 1,546.84 పాయింట్లకు, నిఫ్టీ 495.20 పాయింట్ల వద్ద పతనం కావడంతో దాదాపు రూ.10 లక్షల కోట్ల మదుపరుల సంపద తుడిచిపెట్టుకుపోయింది. పన్ను రాయితీలు, ప్రామాణిక తగ్గింపు మార్పులను ఆశించిన ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు ఎటువంటి ఉపశమనం లభించలేదు. సాంప్రదాయ వైద్య మౌలిక సదుపాయాల బలోపేతానికి ప్రధాన చర్యలు తీసుకుంటున్నట్టు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇందులో భాగంగా కొత్తగా మూడు ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సంస్థలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ఆయుష్ ఫార్మసీల అప్‌గ్రేడ్‌ను బడ్జెట్ ప్రసంగంలో ప్రతిపాదించారు. ఆయుర్వేద ఆధారిత ఆరోగ్య సంరక్షణ, ఆయుష్ వ్యవస్థ కింద సేవలు మెరుగుపర్చడం, రోగులకు మెరుగైన ఔషధాల లభ్యత వీటి లక్ష్యమని వివరించారు. వైద్యం, పర్యాటకం కోసం ఐదు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇస్తుందని తెలిపారు. ప్రపంచ సాంప్రదాయ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల్లో భారతదేశ పాత్రను బలోపేతం చేయడానికి గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో డబ్ల్యూహెచ్‌వో గ్లోబల్ సెంటర్ ఫర్ ట్రెడిషనల్ మెడిసిన్‌ను అప్‌గ్రేడ్ చేస్తామని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ప్రభుత్వ రంగ ఎన్‌బీఎఫ్‌సీలో సామర్థ్యాన్ని మెరుగుపర్చడానికి మొదటి అడుగుగా పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్‌లను పునర్నిర్మించాలని ప్రతిపాదించారు.**బడ్జెట్ నిర్ణయాలు** 1. పన్ను చెల్లింపుదారులకు ఎలాంటి ఊరట లభించలేదు. ఏప్రిల్ 1 నుంచి అమలు కానున్న కొత్త పన్నుల్లో ఏవైనా పన్ను మినహాయింపులు, కోతలు ఉండొచ్చని భావించినా.. బడ్జెట్‌లో అలాంటివేమీ ప్రకటించలేదు. అయితే, దేశంలో పెట్టుబడులు పెట్టి, క్లౌడ్ సర్వీసెస్ అందించే డాటా సెంటర్లకు మాత్రం సరళమైన పన్నులు విధించారు.2. క్యాన్సర్ పేషెంట్లకు ఊరట కలిగిస్తూ, చికిత్స కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అత్యావశ్యక ఔషధాలపై దిగుమతి సుంకాన్ని మినహాయిస్తున్నట్టు ప్రకటించారు. ఈ నిర్ణయంతో 17 రకాల ఔషధాల ధరలు తగ్గుతాయని చెప్పారు. అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మరో ఏడు కీలక ఔషధాలపై కూడా దిగుమతి సుంకాలు తగ్గుతాయి.3. కొత్తగా వచ్చే టెక్నాలజీలపై సమీక్ష జరిపేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తారు. సెమీ కండక్టర్ల తయారీ సహా, ఇతర సేవారంగాలకు ప్రోత్సాహకంగా ఐదేండ్లలో రూ.40 వేల కోట్లు కేటాయించారు. 4. 2026-27 ఆర్థిక సంవత్సరానికిగానూ సైన్యానికి రూ.2.19 లక్షల కోట్లు కేటాయించారు. ఇది గతేడాది కంటే 21.84 శాతం అదనం. మొత్తం రక్షణ రంగానికి రూ.7.85 లక్షల కోట్లు కేటాయించారు. 5. వేగంగా, స్థిరమైన అభివృద్ధి సాధించేందుకు తయారీ రంగం, ఇతర చిన్న పరిశ్రమలు వంటి ఆరు కీలక రంగాలకు ప్రోత్సాహం అందిస్తారు. ఇండియాను బయో గ్లోబల్ ఫార్మా హబ్‌గా మార్చేందుకు బయో ఫార్మా శక్తి మిషన్ పేరుతో ఐదేండ్లలో రూ.10 వేలకోట్లు కేటాయించారు. 6. మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేసి వస్త్ర తయారీ రంగాన్ని ప్రోత్సహించారు. ఖాదీ, చేతి కళా ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించేందుకు మహాత్మాగాంధీ గ్రామ సమాజ్ పథకాన్ని ప్రకటించారు.7. బ్యాంకింగ్ రంగాన్ని సమీక్షించేందుకు ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తారు. విదేశీ మారక వ్యవస్థను ప్రోత్సహించేందుకు, భారతీయ ఈక్విటీల్లో విదేశీయులు పెట్టుబడులు పెట్టేందుకు కూడా కమిటీలను ఏర్పాటు చేస్తారు.8. దేశవ్యాప్తంగా పలు ప్రధాన నగరాలకు ఏడు హై స్పీడ్ రైల్ నెట్‌వర్క్ ఏర్పాటు చేస్తారు. 9. రేర్ ఎర్త్ మినరల్స్ (అరుదైన ఖనిజాలు) కోసం చైనా వంటి దేశాలపై ఆధారపడకుండా నాలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక కారిడార్లు ఏర్పాటు చేస్తారు. తమిళనాడు, ఏపీ, కేరళ, ఒడిశాల్లో ఈ కారిడార్లు ఏర్పాటవుతాయి.10. మెడికల్ టూరిజంను ప్రోత్సహించేందుకు ప్రత్యేక హబ్స్ ఏర్పాటు చేస్తారు. దీనిలో భాగంగా ఆయుష్ కేంద్రాల పేరుతో ఐదు మెడికల్ హబ్స్ ఏర్పాటు చేస్తారు. 11. కేంద్ర ఎన్నికల సంఘానికి ఈ బడ్జెట్‌లో 25.33 శాతం కేటాయింపులు పెంచారు. 2025-26లో రూ.304.98 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.382.22 కోట్లకు పెరిగింది.12. పట్టణ ప్రాంతాల్లో పేదల ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకానికి 2025-26లో రూ.3,500 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.3,000 కోట్లకు తగ్గించారు. 13. స్వచ్ఛ భారత్ మిషన్‌కు 50శాతం నిధుల కోత విధించారు. 2025-26లో రూ.5వేల కోట్లు కేటాయిస్తే, ఇప్పుడు రూ.2,500 కోట్లకు తగ్గించారు. దేశంలో వాతావరణ సంక్షోభం నెలకొన్న పరిస్థితుల్లో కాలుష్య నియంత్రణకు కేటాయింపులు తగ్గించారు. 2025-26లో రూ.1,300 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో 1,091 కోట్లు కేటాయించారు. పడిపోయిన ప్రభుత్వ ఆదాయం అత్యవసర వ్యయంలోనూ తగ్గుదల కేంద్ర ప్రభుత్వ మూలధనం, రెవెన్యూ వసూళ్లు...రెండూ పడిపోయాయి. గత సంవత్సరపు మూలధనపు వసూళ్లను రూ.16.4 లక్షల కోట్లుగా అంచనా వేయగా సవరించిన అంచనాలలో రూ.16.2 లక్షల కోట్లుగా చూపారు. రెవెన్యూ వసూళ్లు అంతకంటే దారుణంగా పడిపోయాయి. రూ.34.2 లక్షల కోట్లు వస్తాయని అంచనా వేయగా వచ్చింది రూ.33.4 లక్షల కోట్లే. ఇదిలావుండగా ప్రభుత్వ వ్యయం కూడా తగ్గిపోయింది. మూలధనపు వ్యయం రూ.15.5 లక్షల కోట్లు ఉంటుందని అంచనా వేయగా అది రూ.14 లక్షల కోట్లకు తగ్గింది. ఆదాయం, వ్యయం పడిపోతున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం ఈ రెండు పద్దుల కింద అధిక మొత్తాన్ని చూపేందుకు వెనుకాడడం లేదు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు 4.4 శాతం ఉంటుందని అంచ నా వేశారు. ఖర్చును తగ్గించి చూపించారు. వనరులను పెంచుకో వడంలో ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించలేకపో వడంతో తాగునీరు, పారిశుధ్యం వంటి ప్రజలకు అత్యవసరమైన ముఖ్యమైన పథకాలకు పెద్దగా ఖర్చు చేయలేకపోయింది.**రీఫామ్ ఎక్స్‌ప్రెస్‌కు కొత్త శక్తి బడ్జెట్‌పై ప్రధాని మోడీ** కేంద్ర బడ్జెట్ 2026-27 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం. ఇది సంస్కరణల ప్రయాణాన్ని బలోపేతం చేస్తుంది. మూలధన వ్యయానికి, వృద్ధికి మధ్య కేంద్ర ఆర్థికమంత్రి సమతూకం పాటించారు. వికసిత్ భారత్ నిర్మాణానికి మార్గనిర్దేశనం చేస్తుంది. త్వరలో ఇండియా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది". ప్రభుత్వ సంస్కరణల ఎజెండాకు రీఫామ్ ఎక్స్‌ప్రెస్ ఇది.**కార్పొరేట్లకు దోచిపెట్టే బడ్జెట్ ప్రజలకు, రాష్ట్రాలకు వ్యతిరేకం : సీపీఐ(ఎం) తీవ్ర విమర్శ** కార్మికులను, సమాజంలో సామాజికంగా అణచివేతకు గురైన వర్గాలను, అలాగే దేశ విస్తృత ఆర్థిక ప్రయోజనాలను పణంగా పెట్టి కొద్దిమంది బడా పారిశ్రామికవేత్తలు, సంపన్నులు, కుబేరుల సంకుచిత ప్రయోజనాలను పెంచి పోషించేందుకు మోడీ ప్రభుత్వం ప్రదర్శిస్తున్న రాజీలేని నిబద్ధతకు స్పష్టమైన నిదర్శనమే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అని సీపీఐ(ఎం) విమర్శించింది. సంక్షోభాల దిద్దుబాటేది ?**ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్ : రాహుల్ గాంధీ** దేశం ఎదుర్కొంటున్న సంక్షోభాల దిద్దుబాటును బడ్జెట్ విస్మరించింది. "యువత ఉద్యోగాలు కోల్పోవడం, తయారీ రంగం పడిపోవడం, పెట్టుబడిదారులు మూలధనాన్ని వెనక్కితీసుకోవడం , కుటుంబ పొదుపులు పడిపోవడం, రైతులు ఇబ్బందులు, ప్రపంచదేశాల నుంచి పొంచి వున్న ముప్పు గురించి ప్రస్తావించలేదు.**ధరలు పెరిగేవి** విలాసవంతమైన వాచ్‌లు, ఆల్కహాల్, సిగరెట్లు, బీడిలు, పాన్ మసాలా, గుట్కా, కాఫీ రోస్టింగ్, వెండింగ్ యంత్రాలు, అమోనియం ఫాస్ఫేట్, అమోనియం నైట్రో ఫాస్ఫేట్, చిత్రీకరణకు వాడే పరికరాలు, కెమెరాలు,
ఆదాయపు వివరాలు సరిగ్గా చూపని వారికి విధించే జరిమానా 100 శాతం పెంపు బహిర్గతం చేయని చరాస్థులపై ఇప్పుడు జరిమానా విధింపు ఫ్యూచర్స్-ఆప్షన్స్ ట్రేడింగ్ **ధరలు తగ్గేవి** క్యాన్సర్ ఔషధాలు, అరుదైన వ్యాధులు , డయాబెటిక్ మందులు, విద్యుత్తు వాహనాల్లో వాడే ఇవి బ్యాటరీలు, సోలార్ ప్యానల్స్, విదేశీ యాత్రలపై పన్ను, మైక్రో ఒవెన్స్, విదేశీ విద్య, చెప్పులు, ఎయిర్‌క్రాఫ్ట్ విడిభాగాలు దేశీయంగా తయారయ్యే మొబైల్స్, ట్యాబ్‌లు , ఎనర్జీ ట్రాన్సిషన్ పరికరాలు క్యాపిటల్ గూ డ్స్,క్రిటికల్ మినరల్స్‌అణు విద్యుత్తు ప్రాజెక్టులకు వాడే పరికరాలు.

# సుప్రీం అంటే మీరేనా?

(మొదటి పేజీ తరువాయి)

నినాదాలు చేశారు. భారీ బందోబస్తు మధ్య ఆరుగురు సిట్ అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. విచారణ పర్వం పూర్తిగా వీడియో రికార్డింగ్ చేశారు. అధికారులు అడిగిన పలు ప్రశ్నలకు నేరుగా సమాధానమిచ్చిన కేసీఆర్ మరికొన్నింటికి ఎదురు ప్రశ్నించారు. ఒక సందర్భంలో ఇదంతా సిల్లీ వ్యవహారమనీ, కేవలం రాజకీయ కక్షతోనే సాగిస్తున్న డ్రామా అంటూ ఆయన అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. సిట్ ఇచ్చిన నోటీసుల మేరకు... కేసీఆర్ ఆదివారం భారీ కాన్వాయ్ తో ఎర్రవల్లి ఫామ్‌హౌస్ నుంచి మధ్యాహ్నం 12.30గంటల సమయంలో నందినగర్ నివాసానికి చేరుకున్నారు. ఇతరులు అటువైపు రాకుండా కట్టుసీఆర్ నివాస పరిసరాల్లో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. నగర స్పెషల్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్ విజయ్ కుమార్, మహేశ్వరం డీసీపీ నారాయణరెడ్డి, గ్రేహౌండ్స్ కమాండెంట్ రవీందర్ రెడ్డి, కూకట్‌పల్లి డీసీపీ రితురాజ్, శంషాబాద్ అదనపు ఎస్పీ ఎఎస్ రావు, ఏసీపీలు శ్రీధర్ రికార్డింగ్ పరికరాలతో ఆయన నివాసానికి చేరుకున్నారు. రెండో అంతస్తులో వెయిట్‌చేస్తున్న సిట్ అధికారుల వద్దకు న్యాయవాదులతో కలిసి మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో కేసీఆర్ వచ్చారు. విచారణ గదిలోకి న్యాయవాదులను అనుమతించ లేదు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు మొదటి అంతస్తులో ఉండి పరిస్థితిని సమీక్షించారు. మధ్యాహ్నం 3.10గంటలకు విచారణ ప్రారంభించారు. ఫోన్ ట్యాపింగ్ జరుగుతున్నట్టు మీకు ముందుగానే తెలుసా..? మీకు అవసరమైన వ్యక్తుల సమాచారం కోసం వారి ఫోన్లు ట్యాపింగ్ చేయమని అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావును ఆదేశించారా? ఈ విషయంలో అప్పటి టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావును కూడా ఉపయోగించుకున్నారా? అనే ప్రశ్నలతో అధికారులు విచారణను ప్రారంభించినట్టు తెలిసింది.అయితే, ఉదయమే ఇంటెలిజెన్స్ అధికారులు సీఎంగా ఉన్న తనను కలిసి శాంతిభద్రతల సమాచారం చెప్పేవారనీ, ఆ సమాచారం ఎలా సేకరించారనే విషయం తనకు అప్రస్తుతమని కట్టుసీఆర్ చెప్పినట్టు తెలిసింది. దేశ భద్రత, ప్రభుత్వ సుస్థిరత, మావోయిస్టుల కదలికలపై ఇంటెలిజెన్స్ అధికారులు ఫోన్ ట్యాపింగ్ చేస్తుంటారు. అది వారి విధుల్లో భాగమని మీకు తెలియదా? అని అడగ్గా కట్టుసీఆర్ సిట్ అధికారులను ఎదురు ప్రశ్నించినట్టు తెలిసింది. సుప్రీం నుంచి వచ్చిన ఆదేశాలతోనే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్టు గతంలో తాము అరెస్ట్ చేసి విచారించిన అధికారులు తెలిపిన విషయాన్ని వివరిస్తూ ..ఆ సుప్రీం మీరేనా? అని కేసీఆర్‌ను ప్రశ్నించగా దానికి ఆయన నేరుగా సమాధానమివ్వలేదని సమాచారం. కాగా, బీఆర్ఎస్ పార్టీకి రూ.1100కోట్లకుపైగా నిధులు వ్యాపారులను బెదిరించి ఎలక్ట్రోరల్ బాండ్ల వసూలు చేశారన్న ప్రశ్నలకు కూడా ఆయన సమాధానం ఇవ్వలేదు. కాగా, ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారమనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భద్రతా చర్యల్లో భాగంగా సాధారణంగా నిర్వహించే వ్యవహారమని కేసీఆర్ వాదించినట్టు తెలిసింది. గతంలో సిట్ సేకరించిన సమాచారం, పలు ఆధారాలను కేసీఆర్ ముందుపెట్టి ప్రశ్నించారు. మధ్యలో విరామమిస్తూ రాత్రి 7.45నిమిషాల ప్రాంతంలో విచారణను ముగించి స్టేట్‌మెంట్‌పై కేసీఆర్ సంతకం తీసుకున్నట్టు తెలిసింది. రాత్రి 8గంటల ప్రాంతంలో సిట్ అధికారులు కేసీఆర్ నివాసం నుంచి వెళ్లిపోయారు. కిందికి వచ్చిన కేసీఆర్ అక్కడే ఉన్న కేటీఆర్, హరీశ్‌రావుతో సమావేశమయ్యారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు ఇడి క్లీన్‌చిట్

(మొదటి పేజీ తరువాయి)

డిజైన్ టెక్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, దానికి సంబంధించిన వ్యక్తులు షెల్ కంపెనీల ద్వారా ప్రభుత్వ నిధులను మళ్లించినట్లు గుర్తించింది. వికాస్ ఖన్వేల్కర్, సుమన్ బోస్ , ఇతరులు ఈ నిధులను సొంత ప్రయోజనాల కోసం వాడుకున్నారని ఇడి తేల్చింది. 2024 అక్టోబర్‌లో రూ.23.5 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. 2023 సెప్టెంబర్‌లో వైసిపి ప్రభుత్వ హయాంలో సిఐడి కూడా కేసులు పెట్టింది. ఆయనను అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలు లో పెట్టింది.కానీ ఒక్క రూపాయి ఆర్థిక లావాదేవీలను చూపించలేకపోయింది. తప్పుగా నమోదు చేసిన కేసుగా చివరికి గుర్తించి విజయవాడ లోని ఎసిబి కోర్టులో క్లోజర్ రిపోర్టును సమర్పించింది. చంద్రబాబుపై మోపిన ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదని సిఐడి తన నివేదికలో వెల ?లడించింది. ఈ నివేదికను అంగీకరించిన కోర్టు, జనవరి 13న చంద్రబాబుతో పాటు మరో 36 మందిపై ఉన్న కేసును అధికారికంగా కొట్టివేసింది. ఈ పరిణామాలు రాజకీయంగా, న్యాయపరంగా చంద్రబాబుకు పెద్ద విజయంగా నిలిచాయి. ప్రభుత్వ నిధులను దారి మళ్లించి స్కామ్ చేశారన్న ఆరోపణలను కేంద్ర దర్యాప్తు సంస్థ, రాష్ట్ర దర్యాప్తు సంస్థ రెండూ తోసిపుచ్చడంతో ఈ సుదీర్ఘ న్యాయ వివాదానికి తెరపడింది. అడ్వకేట్ జనరల్ (ఎజి) దమ్మాలపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ సుదీర్ఘ దర్యా ప్తు తర్వాత చంద్రబాబుతోపాటు పలువురు నేతలకు స్కామ్‌తో ఎలాంటి సంబంధం లేదని కోర్టు నిర్ధారించిందని వెల్లడించారు.

## రాష్ట్రపతి భవన్‌లో అమృత్ ఉద్యాన్..

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది అమృత్ ఉద్యాన్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఏడాది సందర్శకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాధారణంగా ఇక్కడ ఈ శీతాకాలంలోనే పూల మొక్కలు అందాన్ని సంతరించుకుంటాయి. అందుకే ఈ సమయంలోనే ప్రజల్ని అనుమతిస్తారు. ఈసారి సందర్శకులు 145 రకాల గులాబి మొక్కల్ని చూడొచ్చు. అర్జున, కృష్ణ, అశ్విని వంటి అరుదైన గులాబీలు ఇక్కడ ఉన్నాయి. అలాగే ఇతర 85 రకాల పూల మొక్కలు కనిపిస్తాయి. ప్రతి రోజు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు గార్డెన్ సందర్శించవచ్చు. ఐదు గంటల వరకు ఎంట్రీ ఉంటుంది. హోలీ పండుగ రోజు మాత్రం సెలవు రోజు.

## ఏపీలో మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటిపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

పెట్రోల్ బాంబులు, కర్రలు, రాళ్లతో దాడి చేశారు. ఇంటికి నిప్పుపెట్టారు. జోగి రమేశ్ నివాసంలో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ సమయంలో జోగి రమేశ్ తండ్రి, ఆయన సతీమణి, పిల్లలు ఇంట్లోనే ఉండటం గమనార్హం.ఘటన సమయంలో జోగి రమేశ్ తిరుపతిలోని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నివాసంలో ఉన్నారు. తిరుపతిలో జోగి రమేశ్ స్పందిస్తూ తన కుటుంబం హత్యకు కుట్ర జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. దాడి విషయం తెలుసుకున్న మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆయన్ను ఫోన్‌లో పరామర్శించారు. దాడికి గురైన విడదల రజని, బ్రహ్మనాయుడిని సైతం జగన్ ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పారు.

## 12వ బడ్జెట్‌లోనూ తెలంగాణకు గుండు సున్నానే

(మొదటి పేజీ తరువాయి)

అంటూ ప్రధాని మోడీ నిత్యం చెబుతూ ఆచరణలో మాత్రం పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విభజన హామీలు సహా తెలంగాణ ప్రాజెక్టులకు రావాల్సిన నిధులన్నింటినీ పెండింగ్‌లో పెట్టారని విచారం వ్యక్తం చేశారు. స్థిరత్వం, క్రమశిక్షణ, వృద్ధి అంటూ నినాదాలు చెప్పే బీజేపీ పెద్దలు ఎందుకు తెలంగాణ విషయంలో వివక్ష చూపుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు.తెలంగాణ నుంచి బీజేపీకి 8 మంది ఎంపీలను ఇస్తే రాష్ట్రానికి మాత్రం గుండు సున్నా ఇచ్చారని కవిత విమర్శించారు. రూ. 34,367 కోట్లతో చేపట్టాల్సిన రీజినల్ రింగ్ రోడ్, హైవేలు, రేడియల్ రోడ్లకు నిధులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మెట్రో ఫేజ్ 2 విస్తరణకు ఇవ్వాల్సిన 50 శాతం నిధులు ఇవ్వలేదన్నారు. కొత్త రైల్వే లైన్స్‌కు క్లియరెన్స్‌లు ఇవ్వకపోగా, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీని అటకెక్కించారని మండిపడ్డారు. తెలంగాణకు దక్కాల్సిన ఐఐఎం, 16 నవోదయ విద్యాలయాలు, 9 కేంద్రీయ విద్యాలయాలను ఇవ్వటం లేదని గుర్తుచేశారు. విభజన చట్టం హామీలైన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సిట్ అధికారులు చట్టాన్ని గౌరవించలేదు..

(మొదటి పేజీ తరువాయి)

విచారణకు సంపూర్ణంగా సహకరించారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అడిగించినట్టుగా సిట్ ప్రశ్నలు వేస్తోందని మండిపడిన ఆయన.. ప్రతి పశ్నకు కుండబద్ధలు కొట్టినట్టు కేసీఆర్ బదులిచ్చారని వెల్లడించారు. సిట్ విచారణ ఎర్రవల్లిలోనే జరిపే విషయంపై కోర్టుకు వెళ్తే తమకు అనుకులూంగా తీర్పు వచ్చేదని.. కానీ తాము అలా చేయలేదని కేటీఆర్ చెప్పారు.కేసీఆర్ సిట్ విచారణ పూర్తయ్యాక నందినగర్‌లోని నివాసంలోనే కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రజల్లో అపోహలు, అసత్యాలు సృష్టించేందుకు సిట్ విచారణను కాంగ్రెస్ సర్కార్ కొనసాగిస్తోందని కేటీఆర్ దుయ్యబట్టారు. 'ఈ కేసులో లీకులే తప్ప అధారాలు లేవు. ఫోన్ ట్యాపింగ్ కేసులో డొల్లతనం క్రమంగా బయటపడుతోంది. ఎలాంటి తప్పు జరగలేదని తేలిపోయింది' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

## బలూచిస్థాన్‌లో దాడులు.. 125 మంది మృతి

**హైదరాబాద్ ఫిబ్రవరి 01:** పాక్ అధీనంలోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో BLA రెబల్స్, ఆర్మీ మధ్య జరిగిన దాడుల్లో 125 మంది చనిపో యారు. 12 ప్రాంతాల్లో BLA దాడులు చేసిందని, అందులో 18 మంది సెక్యూరిటీ సిబ్బంది, 15 మంది పౌరులు చనిపోగా పలువురు గాయపడ్డారని అధికారులు తెలిపారు. మరోవైపు 92 మంది మిలిటెంట్లు చనిపోయినట్లు వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని భద్రతా వర్గాలు చెప్పాయి. అక్కడ పరిస్థితి పూర్తిగా అదుపులోకి రాలేదని సమాచారం.

## అంబటిపై దాడి.. ఏపీ హైకోర్టు సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

వచ్చేంతవరకు అంబటి కుటుంబానికి 24 గంటలు భద్రత ఇవ్వాలని ఆదేశించింది.తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని పేర్కొంటూ టీడీపీ నాయకులు గుంటూరు జిల్లా కేంద్రంలో ఫ్లెక్సీలు నెలకొల్పారు. ఆ ఫ్లెక్సీలను తొలగించాలంటూ అంబటి ఫ్లెక్సీలు ఉన్న చోటుకు కారులో బయలు దేరారు. ఫ్లెక్సీల వద్ద అప్పటికే టీడీపీ నాయకులు కర్రలు చేతపట్టుకుని ఉండడంతో పోలీసులు అంబటిని అక్కడికి రాకుండా అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.ఈ దశంలో అంబటి చంద్రబాబు కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు అంబటి నివాసం దాడి చేసి ఇంటి అద్దాలను, కిటికిలను , కార్లను ధ్వంసం చేశారు. ఇంటికి నిప్పంటించారు. టీడీపీ నాయకుల ఫిర్యాదుతో అంబటి రాంబాబుపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

## రాష్ట్రంలో కుప్పకూలిన శాంతిభద్రతలు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో జగన్ ఫోన్‌లో పరామర్శించారు.రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోందని, వైసీపీ నాయకులు ధైర్యంగా ఉండాలని సూచించారు. చంద్రబాబు ఆటవిక పాలనను ఖండించాలని, పోలీసులను అడ్డుపెట్టుకుని చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాన్ని ఎవరూ ప్రశ్నించకుండా దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీ శ్రేణులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై చిన్నచూపు: డిప్యూటీ సీఎం భట్టి

(మొదటి పేజీ తరువాయి)

మెడికల్ టూరిజం హబ్‌గా ఉంది. ఆరెంజ్ ఎకానమీలోనూ హైదరాబాద్‌ను చిన్నచూపు చూశారు. మూసీ పునరుజ్జీవన పథకానికీ నిధులు ఇవ్వలేదు" అని భట్టి వ్యాఖ్యానించారు.

# 7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కుక్కదువు సోమయ్య ఇంటింటి ప్రచారం....

● కాంగ్రెస్ కు ఓటు వేద్దాం అభివృద్ధికి బాటేద్దాం

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01** :యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ నగర పంచాయతీ వెనుక 7వ వార్డుకాలనీ సమస్యలు తెలిసిన వ్యక్తిగా 7వ వార్డులో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికై వార్డ్ కౌన్సిలర్ గా మీ ముందుకు వస్తున్నానని పదవి కోసం కాదని , ప్రజలే ఊపిరిగా పనిచేస్తానని భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాపై ఎంతో నమ్మకంతో 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా అవకాశం ఇచ్చారని 7వ వార్డు అభ్యర్థిగా నామినేషన్ వేసి 15 సంవత్సరాల తరువాత మరల మీ మన్నలను పొందడానికి మీ ముందుకు వస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల రక్షణ నిలిచే పార్టీ అని అనేక అభివృద్ధి సంక్షేమ



కార్యక్రమాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టడమే దినికి నిదర్శన మే. భువనగిరి పట్టణ 7వ వార్డులో విశాలమైన రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఇంటింటికి మిషన్ భగీరథ వాటర్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని , కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి జరుగుతుందని తనను ఆదరిస్తే 7వ వార్డును మరింత అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతానని తెలిపారు. 7వ వార్డులో ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి అని , ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని పేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ , ప్రజల అవసరాలను తీరుస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ తరపున తనకు బీఫామ్ రావడానికి ప్రధాన కారకులైన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నన్నారు. 7వ వార్డు ప్రజలందరూ తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పిట్టల బాలరాజు వార్డు ప్రజలను కోరారు.

# అభివృద్ధి బాధ్యత నాది అవకాశం ఇచ్చే బాధ్యత మీది...

● 7వ వార్డును ఆదర్శ కాలనీగా అన్ని విధాల అభివృద్ధి చేస్తా.

● నాయకునిగా కాదు మీ సేవకునిగా పని చేస్తా ఇండిపెండెంట్ అభ్యర్థి గీస మంజుల ఆనంద్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ఫిబ్రవరి 01:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలో రాబోయే మున్సిపల్ ఎన్నికలలో భువనగిరి మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా గీస మంజుల ఆనంద్ బరిలో ఉన్నారు. మానవత్వంతో వార్డు ప్రజలకు అన్నివిధాల అండగా నిలుస్తూ వార్డు ప్రజల సమస్యలను తీర్చుతూ ఎల్లవేళలా 7వ వార్డులో ప్రజలకు అందుబాటులో ఉంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా పాటుపడతానని మీ బిడ్డగా ఆదరించి గెలిపించి ఆశీర్వదించండి 7 వ వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థిగా గీస మంజుల ఆనంద్ వార్డు ప్రజలను కోరుతున్నారు. 7వ వార్డు ప్రజలు ఆశీర్వదించి తన కి అవకాశం ఇస్తే నిస్వార్ధంగా సేవ చేస్తూ వార్డు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. స్వార్థం కోసం రాజకీయాల్లోకి రావడం లేదని ాూెవశ్రీవతీఖ్అశీఅ నిష్పక్షపాతంగా ప్రజా సేవ చేయాలనే దృడసంకల్పంతో ఎన్నికల బరిలో ఉంటున్నట్టు తెలిపారు.




# రాజకీయ కక్షతోనే బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గారిపై తప్పుడు కేసులు

**చిలుకూరు ఫిబ్రవరి 01(ప్రజావాణి):** చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు అక్కినేపల్లి జానకిరామాచారి ఆధ్వర్యంలో,ఆదివారం తెలంగాణ జాతిపిత, కోట్లాదిమంది ప్రజల ఆరాధ్యుడు కేసీఆర్ పై రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలకు నిరసనగా చిలుకూరు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి నల్లజెండాలతో నిరసన,రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో ప్రతిపక్షాన్ని భయపెట్టే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు అవమానం అని అభిప్రాయపడ్డారు.కేసీఆర్ పై సిట్ అధికారుల దర్యాప్తు ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనం అని రేవంత్ రెడ్డి ప్రజల సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు ఈ డైవర్షన్ పాలిటిక్స్ అని అన్నారు.ప్రజల తరఫున గట్టిగా మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని, మాజీ మంత్రి హరీష్ రావుని, మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ ని



ఎదుర్కోలేక,ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై అక్రమ కేసులతో దాడి చేయడం ఈ ప్రభుత్వ భయానికి నిదర్శనం అని, చట్టం, న్యాయవ్యవస్థలపై మాకు పూర్తి గౌరవం ఉందన్నారు. మంత్రులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ నీతిమాలిన పనులకు పాల్పడుతున్నారు.ఇది స్కీముల ప్రభుత్వం కాదు, స్కాముల ప్రభుత్వం..ప్రజలు ఎప్పుడో గమనించారు అని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి బుద్ధి చెబుతారు అని ఆయన అన్నారు.కేసీఆర్ పై సిట్ అధికారులు అత్యుత్సాహం చూపిస్తున్నారు అని ఆయన అన్నారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మా నాయకులపై లేని కేసులు పెట్టి డైవర్ట్ చేయడానికి ప్రయత్నిస్తుంది ఈ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండా అన్నపూర్ణ, మాజీ జడ్పీటీసీ భట్టు శివాజీ నాయక్,జడ్పీ కో ఆప్షన్ ఆప్షన్ షేక్ జానిమియా ,పిఏసియస్ మాజీ చైర్మన్ అల్సకాని జనార్దన్, తాళ్లూరి శ్రీనివాస్, ఉపసర్పంచ్ బెల్లంకొండ నాగయ్య,షేక్ పాషా,వాసు, రవీందర్ నందలాల్, శంకర్, నాగేంద్ర, హరిబాబు, పిచ్చయ్య, మాదారపు శ్రీనివాస్, షాకీర్, అల్లి వీరబాబు, లింగయ్య, ముత్తాయ్య, సైదమ్మ, మోహనరావు,నర్సయ్య,నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

# 18వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పిట్టల బాలరాజు ఇంటింటి ప్రచారం....




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ నగర పంచాయతీ వెనుక 18 వ వార్డుకాలనీ సమస్యలు తెలిసిన వ్యక్తిగా18 వార్డులో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికై వార్డ్ కౌన్సిలర్ గా మీ ముందుకు వస్తున్నానని పదవి కోసం కాదని,ప్రజలే ఊపిరిగా పనిచేస్తానని భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాపై ఎంతో నమ్మకంతో 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా అవకాశం ఇచ్చారని 18వ వార్డు అభ్యర్థిగా నామినేషన్ వేసి మరల మీ మన్నలను పొందడానికి మీ ముందుకు వస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల రక్షణ నిలిచే పార్టీ అని అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టడం దినికి నిదర్శనమే. భువనగిరి పట్టణ 18 వ వార్డులో విశాలమైన రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఇంటింటికి మిషన్ భగీరథ వాటర్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని , కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి జరుగుతుందని తనను ఆదరిస్తే18వ వార్డును మరింత అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతానని తెలిపారు.18 వ వార్డులో ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి అని , ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని పేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ , ప్రజల అవసరాలను తీరుస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ తరపున తనకు బీఫామ్ రావడానికి ప్రధాన కారకులైన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నన్నారు. 18వ వార్డు ప్రజలందరూ తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పిట్టల బాలరాజు వార్డు ప్రజలను కోరారు.

# మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై కఠినంగా చర్యలు తీసుకోవాలి

● మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు

**ప్రజావాణి ప్రతినిధి దేవిపట్నం ఫిబ్రవరి 1:**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు ఆదివారం అంబటి రాంబాబు వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సాక్షాత్తు శ్రీవారి సొమ్ము 250 రూ. కోట్లు రూపాయలు దోపిడీ చేయడమే కాకుండా పవిత్రమైన శ్రీవారి ప్రసాదం లడ్డులో తయారీ లో ఆవు నెయ్యి బదులుగా 69 లక్షల కేజీల కల్తీ కెమికల్ నై వాడటమే కాకుండా సిట్ రిపోర్టు ద్వారా 36 మంది ఈ పాపం భాగం అయ్యారు అనే చెప్పిన సరే ప్రభుత్వం పై నిందలు వేస్తారా.మీరు చేసిన తప్పులు ప్రజలకు వివరించేలా ఫ్లెక్సీలు వేయిస్తే రౌడీయిజం వాటిని తొలగించి ప్రయత్నం చేస్తారా.మీరు చేసిన తప్పు అని



అడ్డుకుంటే సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు మీద సభ్య సమాజం తలదించుకునేలా వ్యాఖ్యలు చేస్తారా.అంబటి చేసిన విమర్శలు కాదు ఇది తప్పు చేసిన మమ్మల్ని ఏమీ చేయలేదు అనే అహంకారంతో వాగిన చిల్లర వాగుడు వైయస్సార్ బూతు పార్టీ నాయకుడిగా బండబూతులతో రెచ్చిపోయిన అంబటి రాంబాబును తక్షణమే అరెస్టు చేయాలి.ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవాన్ని కాపాడుకోకపోతే ఇక సామాన్యులపై జరిగే దాడులను ఎలా అరికడతాం.ఒక మాజీ మంత్రి హోదాగాలో వ్యవహరించాల్సిన అంబటి రాంబాబు బజారు రౌడీల ప్రవర్తిస్తే ప్రజలకు ఏం సంకేతాలు ఇచ్చినట్లు.రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను సుమోటాగా స్వీకరించి పోలీసులు అరెస్టు చేయాలి భవిష్యత్తులో ఇలా మారే ఇతర నాయకుడు ప్రవరించకుండా న్యాయస్థానం కఠినంగా శిక్షించాలని మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు ధ్వజమెత్తారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా...

● బిజెపి కి ఓటేద్దాం..7వ వార్డు అభివృద్ధికి బాటేద్దాం.

● 7వ వార్డు బిజెపి పార్టీ అభ్యర్థి ఈ యాట సంతోష వెంకటేష్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ఫిబ్రవరి:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలో రాబోయే మున్సిపల్ ఎన్నికలలో భువనగిరి మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా యాట వెంకటేష్ బరిలో ఉన్నారు. మానవత్వంతో వార్డు ప్రజలకు అన్నివిధాల అండగా నిలుస్తూ వార్డు ప్రజల సమస్యలను తీర్చుతూ ఎల్లవేళలా 7వ వార్డులో ప్రజలకు అందుబాటులో ఉంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు అందే విధంగా పాటు పడతానని మీ ఇంటి బిడ్డగా ఆదరించి గెలిపించి ఆశీర్వదించండి 7 వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా యాట వెంకటేష్ వార్డు ప్రజలను కోరుతున్నారు. 7వ వార్డు ప్రజలు ఆశీర్వదించి తన కి అవకాశం ఇస్తే నిస్వార్ధంగా సేవ చేస్తూ వార్డు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు.స్వార్థం కోసం రాజకీయాల్లోకి రావడం లేదని నిష్పక్షపాతం గా ప్రజా Sach చేయాలనే దృడసంకల్పంతో ఎన్నికల బరిలో ఉంటున్నట్టు తెలిపారు.




# నల్లగొండ జిల్లా చండూరు మండలంలో పలు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1 (మన ప్రజావాణి):**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ మండలంలోని పలు గ్రామాలలోగ్రామ శాఖల ఆధ్వర్యంలో ఆదివారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కూసుకుంట్లప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష్యసాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేసీఆర్‌పై అక్రమంగా కేసులు బనాయించి రాజకీయంగా ఇబ్బంది పెట్టే ప్రయత్నాలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. గ్రామలలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమనీ విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్న గౌడ్ మండల ఉపాధ్యక్షులు మాధగోని వెంకటేశం బంగారుగడ్డ ఉప సర్పంచ్ మహబూబ్ సుంకర సత్తయ్య ఆదిశేఖర్ బోయపల్లి వెంకన్న బోయపల్లి దశరథపల్లె నాగార్జున మేడిపల్లి లింగస్వామి భగత్ అధ్యక్షులు నారపాక





శంకర్, మాజీ సర్పంచ్ నందికొండ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందికొండ వసంత ధనయ్య,బీ ఆర్ఎస్ నాయకులు బుర్కల శ్రీనివాస్ గౌడ్, నారపాక నరసింహ,నాగిళ్ళ శంకర్, కొంపల్లి శంకర్, గాలెంక కృష్ణయ్య, కడారి లింగస్వామి,చెనగోని శ్రీనివాస్, నారపాక యాదయ్య,ఈరటి లక్ష్మయ్య, బండమీది వేణు, కొంపల్లి అనిల్, నారపాక అనిల్,ఈర గట్ల యాదయ్య, బండమీది సత్తయ్య, నాగిళ్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు



# ఎదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు






**ఖమ్మం టౌన్ ప్రతినిధి మన ప్రజావాణి ఫిబ్రవరి 1 :** టి సి వి రెడ్డి పంక్షన్ హాల్లో ఎదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు..ఈకార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11 న మున్సిపల్ ఎన్నికలు జరగబోతున్నాయన్నారు..అనేక సర్వేలు చేసి కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించారని ఆయన చెప్పారు..గతంలో ఎన్నికలు లేకపోవడంతో ఈ ప్రాంతం వెనకబడిందన్నారు..ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మున్సిపాలిటీ చేశారు..అన్ని ప్రాంతాల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాడం తో పట్టణ కల వచ్చిందన్నారు,అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి,కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్నబియ్యం ఇస్తుందన్నారు..

# కనుల పండువగా 'కళ్యాణ' మహోత్సవం!

● స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ● కూసుమంచిలో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్రంలో ఆధ్యాత్మిక పరవశం వెల్లివిరిసింది.శ్రీ స్వామివార్ల తిరుకళ్యాణ మహోత్సవం భక్తుల జయజయధ్వానాల మధ్య అత్యంత వైభవంగా ఆదివారం జరిగింది. మంగళవాయిద్యాలు,వేద మంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.పట్టువస్త్రాల సమర్పణ ఈ వేడుకకు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు, గ్రామ పెద్దలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్వామివార్ల కళ్యాణ ఘట్టం సందర్భంగా ఆయన పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.లోక కళ్యాణమే లక్ష్యం పూజల అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..“స్వామివారి కృపతో కూసుమంచి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలని” ఆకాంక్షించారు.శాంతి,సమృద్ధి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం టౌన్ ప్రతినిధి మన ప్రజావాణి ఫిబ్రవరి 1 :** ఖమ్మం నగరంలోని ఎన్ ఎస్ పి గెస్ట్ హౌస్ నందు ఖమ్మం పార్లమెంట్ మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జీ అటవీ, పర్యావరణం,దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖనీ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు.. అనంతరం శాలువా కప్పి సత్కరించారు..ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వెజండ్ల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రజావాణి కార్యక్రమం రద్దు.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజావాణి //పెద్దపల్లి** కలెక్టరేట్లో సోమవారం నాడు (02.02.2026) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికలు మాడల్ కోడ్ అమలులో ఉన్నందున అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు, పురపాలక ఎన్నికల అనంతరం ప్రజావాణి నిర్వహణపై మరోసారి పత్రిక ప్రకటన విడుదల చేస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చండూర్ మున్సిపాలిటీలో మూడవ బిఆర్ఎస్ అభ్యర్థి సామ సుజాత యాదవ్ రెడ్డి ప్రచారం



**నల్లగొండ బ్యూరో ఫిబ్రవరి 1 (మన ప్రజావాణి):**నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు జనరల్ మహిళ స్థానం కావడంతో మూడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా సామ సుజాత -యాదవరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ తరువాత ఆదివారం మూడో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వార్డులో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి మూడవ వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి, ప్రజలు కోరుకున్న అభివృద్ధిని తప్పక సాధిస్తానని హామీ ఇచ్చారు. తమ కుటుంబం ప్రజలతో ఉన్న అనుబంధం, వారి సేవా భావం విజయం సాధించే బలం అవుతుందన్న నమ్మకం వ్యక్తం చేసారు. వార్డు ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సామ యాదవ రెడ్డి, చొప్పరి దశరథ, చండూరు చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు రాపోలు వెంకటేశం, కళ్ళెం సైదుల్ రెడ్డి, ఆవుల కళ్యాణ్, కారింగు సత్తయ్య, దాసరి స్వామి, కళ్ళెం మహేందర్ రెడ్డి, కారింగు సాయికుమార్, చిలుకూరి సందీప్ రెడ్డి, జక్కలి సందీప్, చెన్నగాని బిక్షమయ్య గౌడ్ అయితగోని విక్రమ్ గౌడ్, రాపోలు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రామాపురం ఉద్యోగ మిత్ర మండలి నూతన కమిటీ ఎన్నిక








**చిలుకూరు ఫిబ్రవరి 01(ప్రజావాణి):** చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో ఉద్యోగ మిత్ర మండలి మాజీ అధ్యక్షులు వేమూరి జానకి రామ్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించి ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నికచేయటం జరిగింది. నూతన అధ్యక్షులుగా పాయిలి రమేష్, ప్రధాన కార్యదర్శిగా షేక్. జబ్బార్, ఉపాధ్యక్షులుగా ఆరె నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజలను,రాజకీయ ప్రతినిధులను, గ్రామ అధికారులను సమన్వయ పరుస్తూ అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పాడుతూ రామాపురం ఉద్యోగ మిత్ర మండలికు గుర్తింపు తెస్తామని నూతన అధ్యక్షులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ జనరల్ సాయి భార్గవ్ ఉపాధ్యాయులు షేక్ రఫి పాల్గొన్నారు

### మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలవడాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరావు ఆధ్వర్యంలో

- మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా బి ర్ స్ శ్రేణులు నిరసనలు







**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం జనవరి 01** నేడు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు నేడు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలవడాన్ని వ్యతిరేకిస్తూ ఆ పార్టీ ఆందోళనలకు దిగుతోంది. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపటరు మిర్యాలగూడ నియోజకవర్గం అడవిదేవులపల్లి మండలం బంగారుకుంత తండ గ్రామపంచాయతీ ఉల్సైపాలె.గ్రామపంచాయతీ కొత్త నంధి కొండా లలో భారీగా బీ ర్ యస్ శ్రేణులు నిరసనలు తెలియచేసారు

# విద్య జీవితాన్ని మార్చే ఆయుధం

- విద్య జీవితానికి మార్గదర్శి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఫిబ్రవరి 01):** విద్య జీవితాన్ని మార్చే ఆయుధం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆదివారం రోజు జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 షెడ్యూల్డ్ కులాల వసతి గృహాలలో 10వ తరగతి చదువుతున్న 212 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులను కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించి, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అలంకరణ గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య అనేది జీవితాన్ని మార్చే ప్రధాన ఆయుధమని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సూచించారు. 10వ తరగతిలో వచ్చే మార్కులు మాత్రమే జీవిత విజయానికి కొలమానం కాదని, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి సమాజంలో స్థిరపడినప్పుడే నిజమైన విజయాన్ని పొందినట్టు అవుతుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు



క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వము ఎస్సీ విద్యార్థుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వార్డెన్ల సూచనలను పాటిస్తూ నిరంతర కృషితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ ప్రేరణ, శిక్షణ తరగతుల ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగి,మెరుగైన విద్యా ఫలితాలు సాధించేందుకు దోహదపడు తాయని కలెక్టర్ తెలిపారు.అనంతరం సబ్జెక్టు నిపుణులు విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలకు సంబంధించిన ముఖ్యమైన బోధన అంశాలపై శిక్షణ అందించారు. ప్రతి సబ్జెక్టులో ముఖ్యమైన అధ్యాయాలు, ప్రశ్నల రూపకల్పన, సమయ నిర్వహణ, పరీక్షలలో మార్కులు ఎలా సాధించాలి అనే అంశాలపై వివరంగా




బోధించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ, పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించే విధంగా మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎ. శ్రీలత, సహాయ సంక్షేమ అధికారులు కొప్పుల హనుమంతరావు, సిహెచ్. అక్షయ్, జిల్లాలోని వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆర్.వి.ఆర్. ప్రసాద్, నరసింహారావు, సాయి చరణ్, నాగలక్ష్మి, బోధన సిబ్బంది తారాచంద్, మోహన్ రావు, దస్తగిరి, బి.వి.ఎల్. కుమార్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డయి

- మునుగోడు మాజీ ఎమ్మెల్యే శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు

**నల్లగొండ బ్యూరో ఫిబ్రవరి 1 (ప్రజావాణి)** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోఉద్యమ నాయకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) గారిని కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే రాజకీయ ప్రతీకారంతో సిట్ విచారణ పేరుతో వేధింపులకు గురిచేస్తున్న చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీకి మాజీ శాసనసభ్యులు శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు నేతృత్వం వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజాప్రతి నిధులు, అభిమానులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు."కేసీఆర్ గారిపై కుట్రలు ఆపాలి", "సిట్ విచారణ పేరుతో రాజకీయ వేధింపులు మానాలి" అంటూ నినాదాలతో చౌటుప్పల కేంద్రం మార్మోగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు గట్టిగా ప్రసంగిస్తూ,తెలంగాణ సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన ఉద్యమ నాయకుడిని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన తొలి ముఖ్యమంత్రిని కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే లక్ష్యంగా చేసుకుని అసత్య ఆరోపణలు, విచారణల పేరుతో రాజకీయంగా



దెబ్బతీయాలని చూస్తోందని తీవ్రంగా మండిపడ్డారు.ప్రజల వ్యతిరే కతను కాంగ్రెస్ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతుందని, అందుకే ప్రతిపక్ష నేతను అణిచివేసే కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు.కేసీఆర్ గారి పాలనలో తెలంగాణ రాష్ట్రం సాగునీరు, విద్యుత్, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలలో దేశానికే ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు.అలాంటి నాయ కుడిపై సిట్ విచారణల పేరుతో రాజకీయ కక్ష సాధించడం ప్రజా స్వామ్య విలువలకు తూట్లు పొడిచే చర్య అని ఆయన వ్యాఖ్యానిం చారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందు కు,ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్ గారిని టార్గెట్ చేస్తోం దని,ఇలాంటి చర్యలకు బీఆర్ఎస్ భయపడదని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.





# కేంద్ర బడ్జెట్- తెలంగాణకు గుండు సున్నా.. కార్పొరేట్లకు వరం - CPI మీాజ నెల్లికంటి సత్యం

**నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1(ప్రజావాణి):**ఈరోజు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, ఇది పూర్తిగా నిరాశజనకమని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఒక ప్రకటనలో విమర్శించారు.రాష్ట్రం నుండి కేంద్రానికి వేల కోట్ల రూపాయల పన్నులు వెళ్తున్నప్పటికీ, తిరిగి నిధులు కేటాయించడంలో కేంద్రం మరోసారి తెలంగాణ పట్ల వివక్ష చూపిందని ఆయన మండిపడ్డారు. విభజన హామీలైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఊసే ఎత్తకపోవడం కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధిలేమికి నిదర్శనమని అన్నారు.బడ్జెట్‌పై CPI MLC నెల్లికంటి సత్యం మాట్లాడుతూ

రైతులకు నిరాశ:

వ్యవసాయ ఆధారిత దేశంలో, రైతుల సంక్షేమాన్ని కేంద్రం గాలికి వదిలేసింది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు కనీస మద్దతు ధర (మీాా) చట్టంపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం దారుణం. ఎరువుల సబ్సిడీలలో కోత విధించడం నల్లగొండ వంటి వ్యవసాయ ఆధారిత జిల్లాల రైతులపై పెనుభారం మోపుతుంది.చేనేత రంగానికి అన్యాయం: పోచంపల్లి, నారాయణపూర్, పుట్టపాక వంటి ప్రాంతాల్లోని చేనేత కార్మికులు ఎప్పటినుండో కోరుతున్నట్లుగా, చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని ఎత్తివేయకపోవడం శోచనీయం. ముడి సరుకుల ధరలు పెరిగి



నేతన్నలు ఇబ్బంది పడుతుంటే, బడ్జెట్‌లో వారికి ఎలాంటి ఊరట కల్పించలేదు.ఫ్లోరోసిస్ మరియు స్థానిక అంశాల విస్మరణ: నల్లగొండ జిల్లా ఫ్లోరోసిస్ బాధితుల పునరావాసానికి లేదా ఫ్లోరోసిస్ రీసెర్చ్ సెంటర్ బలోపేతానికి ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం విచారకరం. అలాగే రీజినల్ రింగ్ రోడ్ (RRR) భూసేకరణకు సంబంధించి కేంద్ర వాటా నిధులపై స్పష్టత లేదు. నిరుద్యోగం - ధరల పెరుగుదల: పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురాకపోవడం వల్ల నిత్యావసర ధరలు సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోతున్నాయి. దేశంలో నిరుద్యోగం పెరుగుతుంటే, యువతకు ఉపాధి కల్పించే నిర్దిష్ట ప్రణాళికలేవీ ఈ బడ్జెట్‌లో లేవు.తెలంగాణకు రైల్వే లైన్లు, కోచ్ ఫ్యాక్టరీ, విమానాశ్రయాల అభివృద్ధి, భారత్ ఫ్యూచర్ సిటీ, మెట్రో కారిడార్, నిరుద్యోగం రూపు మాపేందుకు, ఉద్యోగ, ఉపాధి మార్గాలు, కొత్త జాతీయ రహదారులకు బడ్జెట్ లో ఏమాత్రం కేటాయింపులు లేకపోవటం కాంగ్రెస్ ప్రభుత్వంపై వివక్ష చూపిందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పై మండి పడ్డారు.యువత, మహిళ సంస్కరణలను ఎన్డీఏ ప్రభుత్వం విస్మరించిందని CPI MLC నెల్లికంటి సత్యం ఆరోపించారు. కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టినా అంకెల గారడీ తప్పా... పేద, మధ్య తరగతి, రైతు, మహిళలకు ఒరిగింది ఏమీ లేదని,పెరిగిన ధరలకు అనుగుణంగా కేంద్రబడ్జెట్ లో ఎలాంటి చర్యలు తీసుకోలేదనిచివరగా, ఈ బడ్జెట్ కేవలం అంకెల గారడీ తప్ప, సామాన్య ప్రజలకు, రైతులకు, కార్మికులకు ఒరిగేదేమీ లేదని, ఇది పూర్తిగా కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర హక్కుల సాధన కోసం రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో గళం విప్పుతామని హెచ్చరించారు.

# కేసీఆర్ గారిపై రాజకీయ వేధింపులు నశించాలి: మాజీ ఎమ్మెల్యే నల్లమోతుభాస్కరరావు

- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గారి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**నల్లగొండ బ్యూరో ఫిబ్రవరి 1 (ప్రజావాణి)** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిపై రాష్ట్ర ప్రభుత్వం సాగిస్తున్న రాజకీయ వేధింపులను నిరసిస్తూ మిర్యాలగూడ పట్టణం నేడు గులాబీమయ మైంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (ఖు=) గారు ఇచ్చిన రాష్ట్రవ్యాప్త నిరసనల పిలుపులో భాగంగా, మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే శ్రీ నల్లమోతు భాస్కర్ రావు గారి నేతృత్వంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహిం చారు.రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్దకు పట్టణ నలుమూలల నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తరలివచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకం గా కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయం ఎదుట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అక్కడి నుండి పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి, బస్ స్టాండ్ సమీపం లో ధర్నా నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కేవలం కక్షపూరిత రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తోందని మండిపడ్డారు. "తెలంగాణ రాష్ట్ర నిర్మాత కేసీఆర్ గారిపై కుట్రలు చేయడం మానుకోవాలి. ప్రజా సమస్యలను గాలికొదిలేసి, ప్రతిపక్ష నేతలను వేధించడమే ధ్యేయంగా పెట్టుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు" అని హెచ్చరించారు. కేసీఆర్ గారిపై జరుగుతున్న ప్రతి దాడిని బీఆర్ఎస్ శ్రేణులు ఐక్యంగా తిప్పికొడతామని ఆయన స్పష్టం చేశారు.ఈ నిరసన ర్యాలీ కార్యక్రమం లో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మరియు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ , ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ విజయవంతం




**చిలుకూరు ఫిబ్రవరి01 (ప్రజావాణి):** చిలుకూరు మండల కేంద్రంలోని కవిత జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ల ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ కార్యక్రమం విజయవంతమైనట్లు ఆయా సంఘాల జిల్లా బాధ్యులు చేపూరి కొండలు, తమ్మనబోయిన నరేష్ లు తెలిపారు. ఇట్టి టాలెంట్ టెస్ట్ కు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి 887 మంది విద్యార్థులు హాజరైనట్లు వారు తెలిపారు. టాలెంట్ టెస్ట్ ప్రారంభానికి ముందు సిపిఐ సీనియర్ నాయకులు కస్తూరి సైదులు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ అంబాల వెంకటి చేతుల మీదుగా ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ టాలెంట్ టెస్టులు విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికితీయటానికి దోహదపడతాయని అన్నారు. టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు చేపూరి కొండలు,తమ్మనబోయిన నరేష్ లు మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు అంటే భయాన్ని తొలగించడం కోసం, త్వరలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేయడం కోసం వారిని ఇప్పటినుండే ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు సంబంధించిన పోటీ పరీక్షలకు సంసిద్ధం చేయడం కోసం ఇట్టి టాలెంట్ టెస్ట్ ను నిర్వహించామని, టాలెంట్ టెస్టు విజేతలకు ఈనెల 5వ తేదీన బహుమతులు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు, కవిత జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మాదాల శ్రీధర్, సిపిఐ నాయకులు చిలువేరు ఆంజనేయులు, సిరాపరపు శ్రీనివాస్ రావు, విష్ణు భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు కొల్లు శ్రీనివాస్, ఎస్ టియు నాయకులు కొండ వెంకయ్య, ఏఐవైఎఫ్ చిలుకూరు మండల అధ్యక్ష కార్యదర్శులు అనంతల రాము, కడారు మధు, గోసు వెంకటేష్ ,సాకి నరేష్, డేగ వీరన్న, కొల్లు శ్రీకాంత్ , వెంకటలక్ష్మి, సాయివర్షిత, అనుష ,నిక్షిత, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సిట్ విచారణ పిలవడన్ని నిరసిస్తూ అడవిదేవులపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన




**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఫిబ్రవరి 01:** ఈరోజు కల్వకుంట్ల చంద్రశేఖర రావు మాజీ ముఖ్య మంత్రి విచారణ పేరుతో సిట్ నోటీసు ఇచ్చి వేధిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను అడవిదేవులపల్లి గ్రామపంచాయతీ నందు దహనం చేయడం జరిగింది కార్యక్రమంలో ధనావత్ బాలాజీ నాయక్ మాజీ ఎంపీపీ కుర్ర సేవ నాయక్ నాయక్ మాజీ జెడ్పిటిసి కొత్త మర్రెడ్డి మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుర్ర శ్రీను మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కేశ బోయిన కొండలు మాజీ ఉప సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు పాత లోతు ముని నాయక్ సర్పంచ్ పాతులోత్ రామకోటి రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ గారు పెరుమాళ్ళ శ్రీనివాస్ మాజీ సర్పంచ్ దైద వెంకయ్య మాజీ ఉపసర్పంచ్ పాతులోత్ లాల్ సింగ్ పాతులోత్ మాంగ్య బొల్లంపల్లి దుర్గయ్య శ్రీ కరం రోజు రవి టిఆర్ఎస్ నాయకులు శ్రీ పిల్లి సింగన్న మాజీ సర్పంచ్ రమావత్ మధు టిఆర్ఎస్ నాయకులు కాటం మల్లికార్జున్ గ్రామ శాఖ అధ్యక్షులు కొత్త నందికొండ వివిధ గ్రామాల నుంచి టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు

# వేతన జీవులకు పన్ను బారాన్ని తగ్గించాలి

- కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్.
- బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కు నిధులు అందేలా కేటాంచాలి.
- విదేశీ క్లౌడ్ కంపెనీలకు 2047 వరకు పన్ను మినహీస్తూ బడా కార్పొరేట్లకు పెద్దపీట వేసిన ప్రభుత్వం.
- టీఆర్టీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ వాఖ్యలు.



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :** విదేశీ క్లౌడ్ కంపెనీలకు పన్ను మినహాస్తూ బడా కార్పొరేట్ల కు పెద్ద పిటా వేసిన ప్రభుత్వం అని టీ.ఆర్.టీ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ అటు విద్యా రంగాన్ని, ఇటు మధ్యతరగతి వేతన జీవులను తీవ్ర నిరాశకు గురిచేసిందని తెలంగాణ రాష్ట్ర టీచర్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ అంతా 'హైటెక్' హంగులతో నిండిపోయిందని, విదేశీ క్లౌడ్ కంపెనీలకు 2047 వరకు పన్ను మినహాయింపులు ఇస్తూ బడా కార్పొరేట్లకు పీట వేసిన ప్రభుత్వం, దేశ వెన్నెముకగా ఉన్న ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిరంతరం పన్నులు చెల్లించే ఉద్యోగులను విస్మరించిందని టీఆర్టీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ విమర్శించారు. బడ్జెట్లో ఏ ఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), డిజిటల్ విజ్ఞాన కేంద్రాల వంటి భారీ ప్రకటనలు చేసినప్పటికీ, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు, ఉపాధ్యాయ నియామకాలకు కేటాయింపుల ఊసే లేదని టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పేర్కొంటుందన్నారు. గ్రామీణ విద్యార్థులకు అందే నాణ్యమైన విద్య కంటే హైటెక్ ప్రయోగాలకే ప్రాధాన్యత ఇవ్వడం సమంజసం కాదని, జిడిపిలో 6శాతం నిధుల కేటాయింపు అనే డిమాండ్ను ఈసారి కూడా తుంగలో తొక్కారని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ మొండిపడుతుందన్నారు.

ఆదాయ పన్ను - వేతన జీవులకు తీరని అన్యాయం....

పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిత్యావసరాల ధరల దృష్ట్యా ఆదాయ పన్ను స్లాబ్ రేట్లలో మార్పులు వస్తాయని కోటి మంది వేతన జీవులు ఆశగా ఎదురుచూశారని, అయితే ఎటువంటి వెసులు బాటు కల్పించకపోవడం వారి నడ్డి విరవడమేనని మా టీఆర్టీఎఫ్ వద్దే సంఘ నేతలు స్పష్టం చేశారన్నారు. కొత్త పన్ను చట్టం 2025 పేరుతో కేవలం పరిపాలనాపరమైన మార్పులకే పరిమితమయ్యారని,స్టాండర్డ్ డిడక్షన్ పెంచకపోవడం వల్ల ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులకు ఈ బడ్జెట్ శూన్యమని వారు అభివర్ణించారు. విద్యను డిజిటలైజేషన్ చేయడం మంచిదే అయినా, అది బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అందేలా నిధులు కేటాయించాలని వేతన జీవుల పన్ను భారాన్ని వెంటనే తగ్గించాలని టీఆర్టీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు.

# పదో వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి కొత్తపాటి సతీష్ నుగెలిపించాలని ప్రచారం చేసిన చండూర్ మాజీ మండల పరిషత్ చైర్మన్ తోకల వెంకన్న



**నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1 (ప్రజావాణి)** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూర్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 10 వ వార్డ్ లో కోటమైసమ్మ దేవస్థానంలో, మరియు బ్రహ్మంగారి దేవస్థానంలో ప్రతేక పూజలు నిర్వహించి, 10వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్తపాటి సతీష్ గారీ గెలుపు కోసం చండూరు మాజీమున్సిపల్ చైర్మన్ తోకల వెంకన్నగారూ చండూర్ మాజీ సర్పంచ్ రామగిరి సుభాష్ బిఆర్ఎస్ నాయకులు ఇరిగి గురునాదం గారు,మహిళ అధ్యక్షురాలు సంగెపు సువర్ణ గారు, వార్డ్ అధ్యక్షులు భూతరాజు గిరి గారు,సిద్ది బ్రహ్మం గారు, సిద్ది అమృతం గారు, ఇరిగి ప్రసాద్, సిద్ది పరమేష్, సంకోజు బిక్ష్మయ్య, సంకోజు వెంకటేష్, తరుమణి కుమార్, సుంకోజు శ్రీను,రామగిరి మోహన్, సంకోజు శ్రవణ్, నందు, సాయి, తదితరులు పాల్గొన్నారు

# కారు గుర్తుకు ఓటేద్దాం.. అభివృద్ధికి బాట వేద్దాం....

- భువనగిరి పట్టణ 18వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి అందె శంకర్.
- కారే కావాలి..సారే రావాలి.
- మహిళలకు రూ. 2500..తులం బంగారం పాయే.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 18వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అందె శంకర్ అభివృదే లక్ష్యంగా వార్డు ప్రజల ఆశీస్సులతో వార్డులో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికై మీకు తెలిసిన వ్యక్తిగా వార్డు కౌన్సిలర్ గా మీ ముందుకు వస్తున్నానని , పదవి కోసం కాదు.. ప్రజలే ఊపిరిగా పనిచేస్తానని భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఎంతో నమ్మకంతో 18 వ కౌన్సిలర్ గా అభ్యర్థిగా అందె శంకర్ అనే నేను బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నిరుపేదలకు రక్షణగా నిలిచే పార్టీ అని అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను బిఆర్ఎస్ పార్టీ చేపట్టిందని అనడానికి అతిశయోక్తి లేదు. 18వ వార్డులో విశాలమైన రోడ్లు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , ఇంటింటికి మిషన్ భగీరథ వాటర్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీతోనే పట్టణాలలో అభివృద్ధి జరుగుతుందని , తనను ఆదరిస్తే 18వ వార్డును మరింత అభివృద్ధి దిశగా.. ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. 18 వ వార్డులో ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి అని నని ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని తెలియజేసారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని , గత కెసిఆర్ ప్రభుత్వంలో బతుకమ్మ చీరలు , రైతుబంధు , రైతు బీమా కెసిఆర్ కిట్టు , కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలను అమలుపరచిన పార్టీగా బిఆర్ఎస్ ఉంటుందని , వచ్చే మూడేళ్ల తరువాత మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే పట్టణాలలో గ్రామాలలో కారే కావాలి..కెసిఆర్ ఏ రావాలని కోరుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 18 వ వార్డు ప్రజల అవసరాలను తీరుస్తానని హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ పార్టీ తరఫున తనకు పి ఫాం రావడానికి సహకరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. 18వ వార్డు ప్రజలందరూ తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా 18 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అందే శంకర్ వార్డు ప్రజలను కోరారు.

# కేంద్ర బడ్జెట్లో చేనేతకు మొండి చేయితెలంగాణ చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్



**నల్లగొండ బ్యూరో ఫిబ్రవరి 1 (ప్రజావాణి)** కేంద్ర ప్రభుత్వం 2026-27 ప్రవేశపెట్టిన బడ్జెట్లో చేనేత కార్మికులకు మొండి చేయి చూపిందని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ఆరోపించారు. ఆదివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం చేనేత జౌళి మంత్రుత్వ శాఖకు 5272 కోట్లు కేటాయించిన ప్పటికీ చేనేత రంగానికి కేవలం 200 కోట్లు మాత్రమే కేటాయించడం విచారకరమని అన్నారు. టెక్స్టైల్ మిల్లులకు గుజరాతికి తరలించడానికి చేస్తున్న ప్రయత్నం అని అన్నారు. చేనేత, పవర్ లూమ్ రంగాలలో మార్కెట్ సౌకర్యం లేక జిఎస్టి భారంతో వస్త్రాలు అమ్ముడు పోక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కార్మికులను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. గత సంవత్సరం కూడా 200 కోట్లు మాత్రమే కేటాయించి అవి జీతభత్యాలకు మాత్రమే సరిపోయిందని ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేక పోయిందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత హ్యాండ్లూమ్ బోర్డు, పవర్లూమ్ బోర్డు, హస్తకళల అభివృద్ధి సంస్థ బోర్డ్ ఉన్న సందర్భంలో ఆరు నెలలకు ఒకసారి జరుగుతున్న ఖర్చు, భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించడం జరిగేదని తెలిపారు. బిజెపి ప్రభుత్వం మూడు బోర్డులను ఎత్తివేసి కార్మికులకు ఎలాంటి నిధులు కేటాయించకుండా సంక్షేమ పథకాలు చేపట్టకుండా వదిలేసిందని విమర్శించారు. ఇప్పటికైనా బడ్జెట్లో సవరణలు చేసి చేనేత పవర్ లూమ్ రంగాలకు వేరువేరుగా వెయ్యి కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల చేనేత ,పవర్ లూమ్ కార్మికులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# రాజకీయ కక్ష సాధింపు దృక్పథంతోనే కెసిఆర్ పై కుట్ర

- సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం
- నిరాసన వ్యక్తం చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 1 (మన ప్రజావాణి):** తెలంగాణ ఉద్యమ సారథి, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా మోపిన సిట్ విచారణను తీవ్రంగా ఖండిస్తూ, ప్రజావ్యతిరేక పాలనకు నిరసనగా శంషాబాద్ అంబెద్కర్ చౌరస్తలో బిఆర్ఎస్ శంషాబాద్ డివిజన్ మరియు కొత్వాల్ గూడ డివిజన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను బిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలు పూర్తిగా చట్ట వ్యతిరేక వాదనలకు నిదర్శనమని, రాజకీయ కక్ష సాధింపు దృక్పథంతోనే కేసీఆర్ కుటుంబమే లక్ష్యంగా చేసుకుని అక్రమ విచారణలు చేపడుతున్నారని మండిపడ్డారు. అదేవిధంగా, దేశ సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఇచ్చిన స్పష్టమైన తీర్పులకు విరుద్ధంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత దుర్మార్గమైనదన్నారు. ప్రజాస్వామ్యవిరుద్ధమైనదిగా అభివర్ణించారు. రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తూ, ప్రతిపక్ష గొంతులను అణిచివేయాలనే కుట్రలో ఈ సిట్ డ్రామా కొనసాగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఈ కుట్రలకు బీఆర్ఎస్ శ్రేణులు ఏమాత్రం భయపడరాని , ప్రజల మద్దతుతో ఈ ప్రజావ్యతిరేక పాలనను తప్పకుండా ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ చివరి వరకు పోరాడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవరంపల్లి బుచ్చిరెడ్డి, చిన్నగండు రాజేందర్, కొనమొళ్ళ శ్రీనివాస్,కోలన్ ప్రదీప్ రెడ్డి, బైరమోని మల్లేశ్ ముదిరాజ్,సాలివేంద్రి వెంకట్ రెడ్డి,వీరమళ్ళహన్మంత్ ముదిరాజ్, రాచమళ్ళ జయసింహ, గుంటి చరణ్, పెట్రోల్ సాయి, రమేశ్, పరంధాములు, రఘు రెడ్డి, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద తుప్పర గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు నిరాసన



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 1 (మన ప్రజావాణి):** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీలను నెరవేయకుండా ప్రజలను మభ్యపెడుతూ ఎలక్షన్ వచ్చిన ప్రతిసారి ఏదో కమిషన్ అంటూ ఈ విచారణ ఆ విచారణ అంటూ కాలయాపన చేస్తూ తెలంగాణ ప్రజలను డైవర్షన్ గురిచేస్తుందని మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద తుప్పర గ్రామంలో బిఆర్ఎస్ పార్టీని అనవసరంగా లేనిపోని విచారణ అంటూ బదణం చేస్తుందని మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ పార్టీ నాయకులు నిరాశన వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ మన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఉద్యమ నేత తెలంగాణ కేసీఆర్ ని విచారణ నిమిత్తం పిలవడం జరిగిందని అన్నారు. దాన్ని నిరసిస్తూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు పెద్ద తుప్పర గ్రామం పంచాయతీ లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీమతి దిద్యాల జయమ్మ శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు చిలకమర్రి నరసింహ, మండల పార్టీ అధ్యక్షులు మశీచర్ల మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, గ్రామ సర్పంచ్ శ్రీమతి సుమలత రాజు యాదవ్, ఉపసర్పంచ్లు శేఖర్, గోవింద్ నాయక్, వార్డు సభ్యులు ఎన్.అశోక్, డి. నరేష్, ఎన్.చెన్నాకేశవ్, డి.రాజు, గ్రామ అధ్యక్షుడు డి. శశికాంత్, ఉపాధ్యక్షుడు జె. రాజు మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బి లక్ష్మయ్య గౌడ్, పి మల్లారెడ్డి, కే గోపాల్ నాయక్, అంకం కుమార్, డి గౌతమ్, డి నరసింహ, డి వెంకటయ్య, డి కేశవ్, డి శేఖర్, డి స్వామి, డి కుమార్ మహేందర్ నాయక్, శ్యాం కుమార్, కే శ్రీశైలం, ఏ శ్రీశైలం, ఏ ప్రవీణ్ యాదవ్, ఏ రాజు, ఏ శ్రీనివాస్, గుర్రంపల్లి సాయి, కే ప్రవీణ్, కే సురేష్, డి రాము, డి నరేష్, డి అంజయ్య, కే వెంకటేష్, బి ప్రకాష్, ఎన్. కృష్ణ, ఎన్ మహేష్, బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం



**ముస్తాబాద్,( ప్రజా వాణి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో మున్నురు కాపు పటేల్ సంఘం నూతన కమిటిని ఎకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ అధ్యక్షుడు అనంతుల రాజేశ్వర్,ఉపాధ్యక్షుడు ఆది లక్ష్మణ్,కార్యదర్శి చెక్కపెల్లి లక్ష్మణ్ కోశాధికారి జిల్లెల్ల బిక్షపతి కార్యవర్గ సభ్యులుగా ముచ్చర్ల నరేష్,జిల్లెల్ల మల్లేశ్,జిల్లెల్ల ముత్యం,తోట సురేందర్,ఆది రమేశ్,గౌరవ సలహాదారు వరి లక్ష్మణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సామాజికంగా,రాజకీయంగా సంఘం అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లెల్ల రాజు,ఆది శేకర్, వరి రాజు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# భువనగిరి పోచంపల్లి రెండు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం...

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ - సిపిఐతో కలిసి వెళ్తాం.
- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం రోజు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ భువనగిరి మున్సిపాలిటీ మరియు భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేయడంలో కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు ముందంజలో ఉంటారు. రాష్ట్ర వ్యాప్త ఒప్పందం లో భాగంగా పొత్తుతో ఎన్నికల్లోకి వెళ్తున్నాము. భువనగిరి , భూదాన్ పోచంపల్లి రెండు మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ జెండా ఎగురావేస్తామని దీమను వ్యక్తపరిచారు. ప్రజా రంజక పాలన కు కేరఫ్ అడ్రస్ కాంగ్రెస్ ప్రజా పాలన ప్రజా ప్రభుత్వమే అన్నారు. ప్రజలు గమనించాలి హెచ్ఎండిఏ కింద 56 కోట్ల నిధులు తెచ్చిన ఘనత మాకుందని తెలిపారు. అధికారంలోకి రాగానే పట్టణంలో బృహత్తర కార్యక్రమాలు చెప్పట్టి అభివృద్ధి అంటే ఏంటో చూపించాం...ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. బిఆర్ఎస్ హయాంలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ హయంలో జరిగిందన్నారు. కేసీఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడి ఫోన్ ట్యాపింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి37వ పౌర్ణమి గిరి ప్రదర్శనలో భాగంగా చిరుతల రామాయణ

- తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక జమ్మికుంట మండల అధ్యక్షుడు డాక్టర్ వేముల అశోక్



**జమ్మికుంట ఫిబ్రవరి 01 (ప్రజావాణి):** శ్రీకొండగట్టు ఆంజనేయ స్వామి 37వ పౌర్ణమి గిరి ప్రదర్శనలో భాగంగా చిరుతల రామాయణ తెలంగాణ రాష్ట్రకళాకారుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సత్యనారాయణ గౌడ్ పంతులు ఆధ్వర్యంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వేషధారణలతో గిరి ప్రదర్శన చేయడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కళాకారులవేదికజమ్మికుంట మండల అధ్యక్షుడు డాక్టర్ వేముల అశోక్ కనపర్తి కళాకారుడు ముత్యాల హుస్సేన్ నాయి బ్రాహ్మణ దొంగల రాజయ్య జనగాని శ్రీనివాస్ గౌడ్ రంగమ్మపల్లి కళాకారులు నీల మహేందర్ నిమ్మల శంకర్ పాల్గొన్నారు.

# మున్సిపల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న మాటను నిలబెట్టుకోవాలి.
- బీసీ లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి.
- కొండ దేవయ్య పటేల్,పాలాస నరేందర్ డిమాండ్.



**రాజన్న సిరిసిల్ల/ప్రజావాణి:**ప్రస్తుత ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి బీసీ బహిరంగ సభలో బీసీలకు చట్టబద్ధంగా,రాజ్యాంగ బద్ధంగా స్థానిక ఎన్నికల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను కల్పిస్తామని బీసీ డిక్లరేషన్ చేసి,ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో,ప్రస్తుతం జరుగుచున్న మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయలేక పోవడం బీసీ వర్గాలకు తీవ్ర ఆవేదన కల్గించుచుండేనని కొండ దేవయ్య రాష్ట్ర అధ్యక్షులు, పాలాస నరేందర్ ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇంచార్జ్ లు మాట్లాడుతూ..... బీసీలకు స్థానిక ఎన్నికల్లో ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లు కేంద్రంలో పెండింగ్లో ఉన్నాయని,కోర్టులు అడ్డుచెబుతున్నాయని,కేంద్రంతో రాజకీయ పోరాటం,కోర్టులతో న్యాయ పోరాటం చేస్తామని, రిజర్వేషన్లు చట్టపరంగా అమలు అయ్యేంత వరకు పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరుతామని పదే, పదే సీఎంతో సహా,మంత్రివర్గం పలు మార్లు బాహాటంగా ప్రకటించడం జరిగిందని,ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని ప్రభుత్వాన్ని,కాంగ్రెస్ పార్టీ నేతలను కోరుచున్నామని అలాగే అఖిలపక్ష పార్టీల నేతలు సైతం బీసీలకు పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని,సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని అఖిలపక్ష పార్టీల అధినేతలను బీసీ నేతలు కొండ దేవయ్య, పాలాస నరేందర్ లు కోరారు.

# వైభవంగా శ్రీ కొండగట్టు గిరి ప్రదక్షిణ





**రాయికల్: ఫిబ్రవరి 01 (ప్రజావాణి):**మాఘ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధానం భక్తుల సందడితో కిటకిటలాడింది. స్వామివారి దివ్య అనుగ్రహాన్ని పొందాలనే ఆకాంక్షతో వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణకు తరలివచ్చి జై శ్రీరామ్, జై ఆంజనేయ స్వామి నినాదాలతో కొండగట్టును మారుమ్రోగించారు. గత మూడు సంవత్సరాల ఒక నెల క్రితం ప్రతీ పౌర్ణమి రోజున గిరి ప్రదక్షిణ చేయాలని భక్తులు సంకల్పించగా, అప్పటి నుంచి నిరాటంకంగా ఈ పవిత్ర సంప్రదాయం కొనసాగుతోందని భక్తులు తెలిపారు. ఫిబ్రవరి--01 ఆదివారం మాఘమాస పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన సుమారు 37వ గిరి ప్రదక్షిణలో భక్తులు తండోపతండాలుగా పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. సుమారు 8--9 కిలోమీటర్ల పొడవు గల ఈ గిరి ప్రదక్షిణ మార్గం భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. అడుగడుగునా రామనామ స్మరణ, భక్తి గీతాలు, హనుమాన్ చాలీసా పఠనాలతో వాతావరణం పూర్తిగా భక్తిరసమయంగా మారింది. స్వామివారి దయవలన ఈ గిరి ప్రదక్షిణ విజయవంతంగా పూర్తవుతుందని భక్తులు విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే భవిష్యత్తులో గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తుల సౌకర్యార్థం మూత్రశాలలు, స్వచ్ఛమైన త్రాగునీటి వసతి, మెరుగైన రోడ్డు మార్గం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని భక్తులు కోరారు. శ్రీ కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి ఆశీస్సులతో ఈ గిరి ప్రదక్షిణ భక్తులకు మనశ్శాంతి, ఆధ్యాత్మిక ఉత్తేజం కలిగించిందని, స్వామివారి కృపతో అందరి కోరికలు నెరవేరాలని భక్తులు ఆకాంక్షించారు.

# తొలిముఖ్యమంత్రి,తెలంగాణ బాపూజీగా ప్రజల గుండెల్లో నిలిచిన రాజకీయ కక్షతో కేసీఆర్‌కు సిట్ నోటీసులు

- నేతృత్వంలోఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్‌లో భారీ ర్యాలీ!





**జమ్మికుంట ఫిబ్రవరి 01 (ప్రజావాణి):** హుజురాబాద్ నియోజకవర్గం లోని హుజురాబాద్. పట్టణంలోతెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ బాపూజీగా ప్రజల గుండెల్లో నిలిచిన కేసీఆర్‌కు సిట్. నోటీసులుపంపడాన్నినిరసిస్తూహుజురాబాద్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో ఘనంగా బైక్ ర్యాలీనిర్వహించారు హుజురాబాద్ పట్టణ సమీపంలోని సిరసపల్లి క్రాస్ రోడ్ నుంచి శాలపల్లి ఇందిరానగర్ వరకు కొనసాగింది. రంగాపూర్, గొల్లపల్లి, రాజపల్లి, చెల్పూర్ గ్రామాల మీదుగా సాగిన ఈ ర్యాలీ అంతా జై తెలంగాణ జై కెసిఆర్ సీఎం దాండాంనినాదాలతో మారుమోగింది. అనంతరం తిరిగి సిరసపల్లిక్రాస్. రోడ్. వరకుర్యాలీ నిర్వహించారు ఈ బైక్ ర్యాలీలో దాదాపు 2000 బైకులు పాల్గొనగా, సుమారు 4000 మంది కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారుఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణ సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కేసీఆర్‌కు సిట్ నోటీసులు పంపడం హేయమైన, రాజకీయ కక్షతో చేసిన చర్యగా తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌పై ఎలాంటి అక్రమాలు లేవని, ప్రజలే ఆయనకు అండగా నిలుస్తారని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణం ఎన్నికల ఇంచార్జ్ భూపతి రెడ్డి జమ్మికుంట పట్టణం ఇంచార్జ్ సుదీర్ బి ఆర్ ఎస్.పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్టీ పాల్గొన్నారు.

# నేలకొండపల్లి పట్టణ పద్మశాలి కమిటీ ఎన్నిక



**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి ఫిబ్రవరి 1:**ఖమ్మం జిల్లానేలకొండపల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎలిగేటి గిరి, కార్యదర్శి సామల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నేలకొండపల్లి టౌన్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. టౌన్ కమిటీ అధ్యక్షుడు సామల బ్రహ్మం, ఉపాధ్యక్షుడు గజేంద్ర రామారావు, కార్యదర్శి ఎలిగేటి వెంకటేష్, కోశాధికారి కుసుమ ఉపేందర్,సలహాదారులుగా యరగుంట్ల రమేష్, యచ్చ సైదేశ్వరావు (ఆర్.ఎం.పి) ఏనుగుల నాగేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీకి ముఖ్య అతిథిలు పాలేరు నియోజకవర్గం కార్యదర్శి తుమ్మా ఉపేందరావు, నియోజక వర్గం ఉపాధ్యక్షుడు మోర మల్లయ్య శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పద్మశాలి కుల పెద్దలు దేవరశెట్టి రాము, కుసుమ జనార్ధన్, ఎలిగేటి వెంకటేశ్వర్లు, రచ్చ సహదేవ్, కట్టకం శ్రీను, రచ్చ సైదులు, ఎర్రగుంట్ల సత్యనారాయణ,మోర సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతుంటే ఫేక్ యూనివర్సిటీలతో అడ్మిషన్స్ చేస్తున్న ఫేక్ కన్సల్టెన్సీలు

- కార్పొరేట్,ప్రైవేట్ ఫేక్ యూనివర్సిటీల అడ్మిషన్స్ ను అడ్డుకున్న వామపక్ష విద్యార్థి,యువజన సంఘాలు.
- నకిలీ...! యూనివర్సిటీల,కన్సల్టెన్సీ లపై నిర్వాహకులపై క్రిమినల్ కేసులు పెట్టాలి.
- ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఏ ఐ వై ఎఫ్ పిడిఎస్ యు జార్జి రెడ్డి పిడిఎస్ యు వామపక్ష విద్యార్థి యువజన సంఘాల నేతల హెచ్చరిక
- పోరాట ఫలితంగా విద్య మహోత్సవ్ పేరుతో జరిగిన ఈవెంట్ నిలిపివేత,నిర్వాహకులు అరెస్ట్.









**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఇంటర్మీడియట్ విద్యార్థుల కు,తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి ఇంజినీరింగ్,నీట్ అడ్మిషన్ల కోసం ఫేక్ యూనివర్సిటీలతో ఫేక్ కన్సల్టెన్సీతో కార్పొరేట్,ప్రైవేట్ యూనివర్సిటీలు అడ్మిషన్స్ చేస్తున్నారని విద్యార్థులు తల్లితండ్రులు మోసపోవొద్దని అలా అడ్మిషన్స్ నిర్వహిస్తే చూస్తూ ఊరుకోం అన్ని వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల నేతలు ఇటుకల. రామకృష్ణ ,తుడుశీ. ప్రవీణ్, చింతల. రవేష్,జి. మస్తాన్,జెమ్మి. అశోక్,మందా. సురేష్,లక్ష్మణ్‌లు హెచ్చరించారు. స్థానిక ఖమ్మంలో బైపాస్ రోడ్డు ప్రక్కన దోరేపల్లి కన్వెన్షన్ హాల్ లో ఇంజినీరింగ్, నీట్ అడ్మిషన్ల కోసం ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇతర రాష్ట్రాల ఫేక్ యూనివర్సిటీలతో,ఫేక్ కన్సల్టెన్సీలతో నిర్వహించిన విద్య మహోత్సవ్ పేరుతో నిర్వహించిన కార్యక్రమాన్ని వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులకు,సంఘాల నేతలకు తీవ్ర వాగ్వాదం జరిగింది. గేట్లు నెట్టుకుని పోయి ఎవెంట్ బ్యానర్లను, కటౌట్ లను చించివేయడం జరిగింది.

# దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 1 (మన ప్రజావాణి):** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ మల్లన్న స్వామి ఆలయంలో మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్ని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతు. గ్రామీణ ప్రాంతంలో జరిగే జాతరలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, కృష్ణ ముదిరాజ్, రాజిరెడ్డి, వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబటి నోరు అదుపులో పెట్టుకో చింతూరు టిడిపి మండల కమిటీ



**ప్రజావాణి ప్రతినిధి చింతూరు మండలం ఫిబ్రవరి 1:**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలం అంబటి నోరు అదుపులో పెట్టు కోకపోతే టిడిపి తడాఖాకు తట్టుకోలేవు చింతూరు టిడిపి మండల కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో ఖండించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతూ సభ్య సమాజం సిగ్గుపడేలా సిగ్గుమాలిన పని చేసిన అంబటికి తగిన గుణపాఠం చెబుతామని గర్వంతో మదమెక్కి ఏమి మాట్లాడాలో కూడా ఆలోచించకుండా ఆన్ పార్లమెంటరీ పదాలను వాడటం పట్ల అంబటి పై విచారణ జరిపించి కఠినమైన శిక్ష విధించాలని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజల పట్ల గౌరవం నాయకుల పట్ల విధేయత కూడా లేకుండా ఒక అజ్ఞానుల ప్రవర్తించడం ఆయన దిగుజారుడుకు నిదర్శనం అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటూ శిక్షించాలని మండల కమిటీ డిమాండ్ చేసింది. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్, సీనియర్ మాజీ అధ్యక్షులు ఎండి జహంగీర్, ఎస్టీ సెల్ నాయకులు తుర్రం ముత్తయ్య పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకో తక్షణం సీఎం చంద్రబాబుకు క్షమాపణ చెప్పు మాకు నోళ్లున్నాయి, మేము మాట్లాడగలం - టిడిపి రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాస్ ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు






**ప్రజావాణి ప్రతినిధి ఎటపాక మండలం ఫిబ్రవరి 1:**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ ఎటపాక మండలం , న్యూస్ అప్డేట్ : క్యారెక్టర్ లేని కొంతమంది , మాజీ మంత్రుల స్థాయి మరచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని అసభ్యంగా విమర్శించడం చాలా దురదృష్టకరమని టిడిపి రాష్ట్ర నాయకులు మువ్వ శ్రీనివాస్ , ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు , ఎటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య , సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్ అన్నారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై నాయకులు తీవ్రంగా స్పందించారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండించి తక్షణం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న పెట్టుబడులను చూసి ఓర్వలేక వైకాపా వారు మాటలతో ఇలా దాడి చేస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబుపై అంబటి చేసిన వ్యాఖ్యలను తాము జీర్ణించు కోలేక పోతున్నామన్నారు. తమ నాయకుడు చంద్రబాబు నాయుడు తమకు నేర్పిన క్రమశిక్షణ , ప్రజాస్వామ్యం గురించి తాము బాధ్యతగా ఉంటున్నామన్నారు. అందుకే తమ పార్టీ నాయకులు , కార్యకర్తలు ఎప్పుడూ లైన్ దాటరన్నారు. కానీ ఈరోజు తమ దైవ సమాన నాయకుడు చంద్రబాబుపై అసభ్య "ల"కారాలతో మాట్లాడారని అ నుంచి అమ్మహా వరకు లకారాలతో తమ పార్టీ వాళ్లు కూడా మాట్లాడగలరని పేర్కొన్నారు. కానీ ప్రజాస్వామ్యంలో మన స్థాయిని గుర్తుంచుకోవాలన్నారు. కడప ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి సతీమణిపై కామెంట్ చేసినోడిని సస్పెండ్ చేసిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. మంత్రి పదవి చేపట్టినప్పుడు ఏమీ చేయలేకపోయిన అంబటి రాంబాబు ఇప్పుడు "నోటికొచ్చినట్టు వాగుతున్నాడు" అని మండిపడ్డారు. మరోవైపు వైకాపాలో క్రమశిక్షణ లోపిస్తోందని , గత ఎన్నికల్లో 11 సీట్లకు పడిపోయినా సిగ్గు లేదని విమర్శించారు. ఇప్పటికైనా నీ నోరు , నీ ఒళ్లు అదుపులో పెట్టుకో అంబటి రాంబాబు లేనిపక్షంలో మా సమాధానం మరోలా ఉంటుందని నాయకులు మువ్వ శ్రీనివాస్,దొంతు మంగేశ్వరరావు , ఎటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య , సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్ ఘాటుగా హెచ్చరించారు. వయసు రీత్యా నోరు తప్పి మాట్లాడేసానంటే కుదరదని అంబటి రాంబాబు తప్పకుండా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## యూరియా ఆన్లైన్లో బుక్ చేసుకునే విధానాన్ని రద్దు చేయాలి

- పట్టా లేని రైతులకు యూరియా అందించే పరిష్కారం ఎన్నడూ
- ఎన్నడూ లేని యూరియా కొరతను నివారించాలి సిపిఎం డిమాండ్



**మన ప్రజావాణి ప్రతినిధి పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 2 :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం లో రైతులకు యూరియా ఆన్లైన్లో బుక్ చేసుకునే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ కొమరం కాంతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సంవత్సరం ఎన్నడూ లేని యూరియా కొరత పెరిగిందని ఫలితంగా వ్యవసాయంలో పంటల దిగుబడి తగ్గిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఆన్లైన్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడంలో పట్టాదారులకు కౌలుదారులకు మాత్రమే యూరియా పంపిణీ చేయడం అంటే పట్టా పాస్ పుస్తకాలు లేని రైతులకు యూరియా ఏ విధంగా అందిస్తారో ప్రభుత్వమే సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు ఏజెన్సీ ప్రాంతంలోని రైతులు ఆన్లైన్ వినియోగం చాలా తక్కువ అని ఆండ్రాయిడ్ ఫోన్లు లేని రైతులే అధికంగా ఉన్నారని వారు ఏ విధంగా ఆన్లైన్లో బుక్ చేసుకుంటారో ప్రభుత్వ పెద్దలే సమాధానం చెప్పాలని వారన్నారు ప్రస్తుత వ్యవసాయ సాగులో ముందు తరం పెద్దలు ముసలివారు ప్రధమంగా వ్యవసాయం సాగు చేస్తున్నారని వారిలో చాలామందికి చదివే సక్రమంగా రానప్పటికీ ఆన్లైన్లో బుక్ చేసుకోవడం అంటే తీవ్ర గందరగోళానికి లోనవడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం స్పందించి కొరతను నివారించేలా యూరియా దిగుమతులు పెంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చర్ప సత్యం పాల్గొన్నారు

## ఫోన్ ట్యాపింగ్.. ప్రతిపక్షాలపై రేవంత్ కుట్ర..

- తెలంగాణ తెచ్చి, పదేళ్లు అభివృద్ధి చేసిన నేతపై విచారణ..
- ఎన్నికల ముందే ఎందుకు విచారించాల్సి వస్తుంది..?
- ప్రభుత్వం సమాధానం చెప్పాలి..
- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప.



**టేక్మాల్ ఫిబ్రవరి 01: (మన ప్రజావాణి)** కేసీఆర్ పై విచారణను నిరసిస్తూ బీఆర్ఎస్ ధర్నా.. రాజుల కాలంలో కూడా గూఢచారుల వ్యవస్థ ఉండేది.. ఇంటలిజెన్స్ సంస్థలు ఎప్పుడైనా అసాంఘిక శక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేయడం సర్వసాధారణం.. దానికి ప్రభుత్వంతో ఎటువంటి సంబంధం ఉండదు.. కానీ ఆనాటి మా ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని, మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆయన కుటుంబాన్ని టార్గెట్ చేసి అరెస్ట్ చేసేందుకు విచారణ పేరిట కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల భక్తుల వీరప్ప ఆరోపించారు. కెసిఆర్ పై సిట్ విచారణను నిరసిస్తూ ఆదివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో చౌరస్తా వద్ద బొడ్మట్ పల్లి మెదక్ రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు 420 హామీలు ఇచ్చి అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సింది పోయి ప్రతిపక్షాలను టార్గెట్ చేసి డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా కొలువుతీరిన రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ఏం చేయాలి.. ఎలాంటి పథకాలు తేవాలి.. ఎలా అభివృద్ధి చేయాలి అన్నది పక్కనపెట్టి ప్రతిపక్షాలను ఎలా టార్గెట్ చేయాలి.. అని ఆలోచిస్తూ కూర్చున్నారని ఎద్దేవా చేశారు. ఉద్యమం ద్వారా తెలంగాణను తీసుకువచ్చి పదేళ్లపాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ద్వారా తెలంగాణ అభ్యున్నతికి పాటుపడిన కేసీఆర్ ను విచారించడం ఎన్నికలకు ముందు జరుగుతున్న కుట్రని ఆయన అన్నారు. ఎన్నికల ముందే ఇలా ఎందుకు చేయాల్సి వస్తుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కుట్రను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని అన్నారు. పోలీసులు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరప్ప.నాయికోటి భాస్కర్ కు నచ్చచెప్పి పరిస్థితిని శాంతింపజేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మండలంలోని ఆయా గ్రామాల బీఆర్ఎస్ శ్రేణులు హాజరయ్యారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్.కమ్మరి సిద్దయ్య. యంపి సలీం.బసంత రావు.చింత రవి.పోచయ్య రాజు. రమేష్ నాయక్.కిషన్,మల్లేష్,శ్రీను, గోవింద చారి,సాలవొద్దీన్,నవీన్ కుమార్, లింగం,జయవర్ధన్, సాయిబాబా .మహేందర్.దుర్గేశ్.మాణిక్యం.ప్రవీణ్,షఫీ, యాదయ్య, వెంకటేశం, సత్యం, సంతోష్. రఘుగౌడ్,సంగయ్య, సాయిలు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు





**రాయికల్: ఫిబ్రవరి 01 (ప్రజావాణి):**తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రాయికల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ వేధింపులకు నిరసనగా రాయికల్ బీఆర్ఎస్ పార్టీ మండల,పట్టణ శాఖల ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.మండలంలోని రామాజీపేట ,ఇటిక్యాల, కట్కాపూర్, చింతలూరు,మూటపెల్లి,కొత్తపేట, సింగారావుపేట మిగతా అన్ని గ్రామాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.......కేసీఆర్ ని సిట్ విచారణకు పిలవడం అనేది పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్య అని తీవ్రంగా ఖండించారు.తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన కేసీఆర్ ప్రజాదరణను తట్టుకోలేకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి నిరంకుశ, ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందన్నారు.ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం,ఎన్నికల్లో ఎదురైన పరాభవాన్ని కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు, నోటీసులతో భయభ్రాంతులకు గురి చేస్తోందని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని,అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరంతరం పోరాటం చేస్తాయని హెచ్చరించారు.కేసీఆర్ పై జరుగుతున్న రాజకీయ వేధింపులను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ క్షమించరని,తగిన సమయంలో కాంగ్రెస్కు గట్టి బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు..ఈ నిరసన కార్యక్రమంలో భారీ సంఖ్యలో మండల గ్రామాల అధ్యక్షులు మరియు పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

## సన్నాహక సమావేశంలో పాల్గొన్న దేవాదయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ

- మధిర మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న
- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.




**మధిర మన సమగ్ర ప్రజావాణి ఫిబ్రవరి 1:**దీ.01.02.2026. మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్ నందు మధిర మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో పాటు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు..మధిర నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అడుగులు వేస్తున్నారన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకుపోయి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.. ఇటీవల జరిగిన కూడా ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించారని గుర్తు చేశారు..అదే విధంగా గ్రామాల్లోనే కాదు,పట్టణాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పై విశ్వాసం పెరిగేలా ఈ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు...

## శ్రీ సూర్య ధన్వంతరి ఆలయంలో ప్రత్యేక పల్లకి సేవ



**రాయికల్:ఫిబ్రవరి 01 (ప్రజావాణి):** మాఘ మాసం శుక్ల పక్ష పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 01 ఆదివారం నాడు శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో సూర్య భగవానునికి ప్రత్యేక పూజలు,ప్రత్యేక పల్లకి సేవ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఆదివారం సూర్య భగవానునికి అత్యంత పవిత్రమైన దినంగా హిందూ సంప్రదాయంలో విశేష ప్రాధాన్యత కలిగి ఉంది.ఈ రోజున సూర్యదేవుని ఆరాధన వల్ల ఆరోగ్యం, ఆయుష్షు, విజయం, ఐశ్వర్యం లభిస్తాయని భక్తుల విశ్వాసం.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం స్వామివారికి ప్రత్యేక పల్లకి సేవను నిర్వహించారు. పల్లకి సేవలో పాల్గొన్న ఆర్యుపిపి జిల్లాశాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్,ఇటిక్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ లను ఆలయ అనుసంధాన కర్త భారతాల రాజసాగర్, ఆలయ పూజారి శ్రీహరి లు ఘనంగా సన్మానించి స్వామివారి చిత్రపటం అందజేశారు.తదనంతరం భక్తులకు ఉచితంగా అమృత నిర్గుండి కశాయం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు సూర్య భగవానుడికి ముడుపులు కట్టి తమ భక్తిని వ్యక్తం చేశారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో సత్సంగ సంధాన కర్తలు పెద్ది శ్రీనివాస్,భారతాల రాజసాగర్,ఎలిమిళ్ల సత్యనారాయణ,బీరెల్లి సత్యనారాయణ,ప్రవీణ్, విజయకుమార్,తిరుపతి, మాతలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు శ్రీహరి స్వామి ప్రత్యేక పూజా విధులు నిర్వహించారు.

## తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం అందుకున్న

- దబ్బెట రవీందర్ కాసుల కిరణ్ కుమార్




**జమ్మికుంట ఫిబ్రవరి 01 (ప్రజావాణి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంటపట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట రవీందర్ తెలంగాణ రాష్ట్ర బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కార్యదర్శి కాసుల కిరణ్ కుమార్ కు తెలుగు వెలుగు సాహితీ వేదిక తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ కాళోజి తెలుగు బుక్ ఆప్ రికార్డ్స్ తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వామి వివేకానంద నేతాజీసుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవా లు జాతీయ పురస్కార సన్మాన పత్రం తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం వారు దబ్బెట రవీందర్ కిరణ్ కుమార్ ముదురకోలరాజు కురిమిండ్లఅశోక్ ధర్మల శంకర్ ఆకారపు రమేష్ చేస్తున్న సామాజిక సేవా ప్రజాసేవ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి వీరికి తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారాన్ని మాజీ మంత్రి శాసనమండలి సభ్యులు బస్వ రాజు సారయ్య వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాస్యనటులు ఆర్ఎస్ నంద చేతులమీదపురస్కారంఅందుకున్నారుతెలుగు వెలుగు నిర్వాహకులు పోలోజు రాజ్ కుమార్ ఆచార్య డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందజేయడం జరిగింది ఈ పురస్కారం రావడం పట్ల పలు బీసీ సంఘాలు విశ్వకర్మ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు

## ప్రజావాణి రద్దు..

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఫిబ్రవరి 01,:**2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు- 2026 దృష్ట్యా ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు,దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## గాంధీ భవన్ లో జరిగిన మున్సిపల్ ఎన్నికల సమీక్షా సమావేశంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట.



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి పిబ్రవరి 01:** గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన జహీరాబాద్ పార్లమెంట్ మున్సిపల్ ఎన్నికల సమీక్షా సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు..ఈ సమావేశంలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేలా క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన వ్యూహాలు మరియు ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లే విధానాలపై దిశానిర్దేశం చేయడం జరిగింది..ఈ సమావేశంలో మంత్రులు దామోదర రాజ నర్సింహా, అజహరుద్దీన్ , జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ ,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు,నారాయణఖేడ్ ఎమ్మెల్యే డా. సంజీవ్ రెడ్డి, కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## అంబటి రాంబాబు చంద్రబాబుకి బహిరంగ క్షమాపణ చెప్పాలి

- కోదాడ టౌన్ బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్.మీరా



**కోదాడ ఫిబ్రవరి01(ప్రజావాణి):**ఏపీ వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఉద్దేశించి ఉపయోగించిన భాష అత్యంత హేయమైనది,జుగుప్సాహకరమైనదని బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు షేక్ మీరా విమర్శించారు. ఆదివారం పట్టణంలో ఆయన విలేకరు సమావేశంలో మాట్లాడారు. అసహనం ,దిగజారుడుతనంతో అంబటి రాంబాబు వాడిన పదజాలం సభ్య సమాజం చిదరించుకునే రీతిలో ఉన్నదన్నారు. ప్రతిపక్ష నాయకులు బాధ్యతతో ప్రజాస్వామ్య రీతిలో వ్యవహరించాలే కానీ ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని అసభ్య పదజాలంతో బూతులు తిడితే ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు చూస్తూ ఊరుకోరన్నారు.అంబటి రాంబాబు తన తప్పు తెలుసుకొని చంద్రబాబు నాయుడుకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సమ్మె, బుక్ లెట్స్ కరపత్రాలు ఆవిష్కరణ

- సి ఐ టి యుజిల్లా సహాయ కార్యదర్శికొప్పుల శంకర్.



**జమ్మికుంట ఫిబ్రవరి 01 ( ప్రజావాణి):** ఆదివారం రోజున సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలో దేశవ్యాప్త సమ్మె ఫిబ్రవరి 12వ తేదీన నిర్వహించనున్నట్లు అఖిల భారత కార్మిక సంఘాల పిలుపుమేరకు కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా, ఒకరోజు సమ్మె చేయనున్నట్లు, ఈ సమ్మె ద్వారా నైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిచి నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, రైతు వ్యతిరేక చట్టాలనుఉపసంహరించుకోవాలని, విద్యుత్ సవరణ చట్టం 2025ను ఉపసహరించు కోవాలని, వీబీ జి –రామ్ జి, విత్తనా సవరణ బిల్లు, లను, ఉపసంహరించుకోవాలని, ఎల్ ఐ సిలో 100% విదేశీ పెట్టుబడులనుఅనుమతించరాదని తదితరు డిమాండ్ల పరిష్కార సాధన కోసం, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేస్తున్నట్లు, ఈ సమ్మెలో కేంద్ర కార్మిక సంఘాలు,రాష్ట్ర కార్మిక సంఘాలు, వాటి అనుబంధ యూనియన్లు పాల్గొంటున్నాయని తెలిపారుఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జంబుకంవెంకన్న, రైతు సంఘము, మండల కార్యదర్శి తిప్పరబోయిన శ్రీకాంత్, కమిటీ సభ్యులు రేణుకుంట్ల సారయ్య, కొత్తూరి మల్లయ్య, పర్ల పెల్లి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పై సిట్ వేధింపులు మణుగూరులో బీఆర్ఎస్ నిరసన



**మన ప్రజావాణి ప్రతినిధి పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 2 :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత ధర్నా చేసే హక్కు మాకులేదా రేగా కాంతారావు ముందుంది ముసళ్ల పండుగ అంటూ హెచ్చరిక భద్రాద్రి కొత్తగూడెం ఊమాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై సిట్ విచారణ పేరుతో వేధింపులు జరుగుతున్నాయని నిరసనగా చేపట్టిన ధర్నాను కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవాలని ప్రయత్నించారని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్ర ఆరోపణలు చేశారు ఆదివారం మణుగూరులోని అంబేద్కర్ సెంటర్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిర్వహించిన ధర్నాలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ కేసీఆర్కు నోటీసులు ఇచ్చి సిట్ పేరుతో వేధించడం కక్షపూరిత రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు చేతకాని పాలనతో రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేస్తున్నారని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలు కాలేదని విమర్శించారు కాంగ్రెస్ పాలనపై ప్రజలకు విరక్తి వచ్చిందని అంబేద్కర్ సాక్షిగా చెబుతున్నానని వ్యాఖ్యానించారు

## ఐక్యమత్యంతో కదిలి కాంగ్రెస్ విజయానికి తోడ్పడండి..

- లక్ష్యం ఒక్కటే పార్టీ గెలుపే ముఖ్యం: కాంగ్రెస్ సమన్వయకర్తలు..



**కోదాడ, ఫిబ్రవరి 01/ ప్రజావాణి:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేయాలని మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్తలు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్తవరపు పాండురంగారావు లు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని 14వ వార్డు రామినేని శ్రీనివాసరావు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అభ్యర్థి ఎవరన్నది ముఖ్యం కాదని, పార్టీ గెలుపు కోసమే ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు అండగా ఉంటారని, భవిష్యత్తులో తప్పక న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రామినేని శ్రీనివాసరావు,కందుల కోటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, భద్రారెడ్డి,ఈదుల కృష్ణయ్య, పట్టాభి రెడ్డి ముత్తవరపు రామారావు, మేకల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిసివై పుంగనూరు నియోజకవర్గ కన్వీనర్‌గా ఎద్దుల హరిబాబు యాదవ్



**మన ప్రజావాణి చౌడేపల్లి ఫిబ్రవరి 01** భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గ కన్వీనర్‌గా చౌడేపల్లి మండలం 29ఏ చింతామకులపల్లికి చెందిన ఎద్దుల హరిబాబు యాదవ్ ను నియమించారు. నియోజక వర్గంలో ఆయనకున్న అంకిత భావాన్ని ప్రజా సమస్యలపై పోరాడే పట్టిమను గుర్తించిన బిసివై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ బాధ్యతను అప్పగించారు. ఈ నియామకం పట్ల హరిబాబు హర్షం వ్యక్తం చేశారు. తనకు ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత శ్రీ రామచంద్రయాదవ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పుంగనూరు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి, ప్రజల గొంతుకగా నిలుస్తానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన హరిబాబు యాదవ్ అన్నారు పుంగనూరు నియోజకవర్గ బీసీవై పార్టీ ఇన్చార్జిగా నియమితులైన హరిబాబును పలువురు అభినందించారు.

## బోయకొండపై భక్తుల రద్దీ సాధారణం



**మన ప్రజావాణి చౌడేపల్లి ఫిబ్రవరి 01:** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం దిగు పల్లి పంచాయతీలో వెలసి ఉండు ప్రముఖ పుణ్యక్షేత్రం కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా విరాజిలుతున్న శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ సాధారణంగా కనిపించింది.రాష్ట్రం తో పాటు కర్ణాటక తమిళనాడు నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.కొండ దినాన్ని పురస్కరించుకొని ఉదయాన్నే ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో విశేష అభిషేకము అలంకరణ నిర్వహించారు. మధ్యాహ్నం వరకు క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి ఆలయ ఈవో ఉపక కమిషన్ ఏకాంబరం అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

## చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు తగవు...టీడీపీ నాయకుల ధ్వజం..

- అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి..





**కోదాడ, ఫిబ్రవరి 01/ ప్రజావాణి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను కోదాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం కోదాడలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ అనుభవం లేని వ్యక్తులు స్థాయి మరచి మాట్లాడటం సంస్కారం కాదన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై అసభ్య పదజాలంతో దూషించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ప్రజాక్షేత్రంలో పట్టు కోల్పోయిన వారే ఇలాంటి విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు ఓరుగంటి ప్రభాకర్, ముత్తినేని సైదేశ్వరరావు, భయ్యా నారాయణ, కొల్లు నరసయ్య, సాతులూరి గురవయ్య, జనపనేని కృష్ణ, కోల్లు వెంకటేశ్వరరావు, గుండు నాగేశ్వరరావు, వనపర్తి నాగేశ్వరరావు, మైకు నాగులు, చల్లా గురవయ్య, డాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి రాంప్రసాద్ రెడ్డికి భారీ గజమాలతో ఘన స్వాగతం పలికిన కూటమి నాయకులు

- శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి







**మన ప్రజావాణి మదనపల్లి ఫిబ్రవరి 01:**రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం సాయంత్రం మదనపల్లె పర్యటనకు విచ్చేయుచున్న సందర్భంగా మదనపల్లి నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై మంత్రికి క్రేన్ సహాయంతో భారీ గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. మంత్రివర్యులు శ్రీకృష్ణదేవరాయలు సర్కిల్ కు చేరుకోగానే టిడిపి అభిమానులు భారీ సంఖ్యలో హాజరై ఆ ప్రాంతం మారు మ్రోగే విధంగా బాణాసంచా, డప్పు వాయిద్యాలతో ఆనందోత్సాహాల మధ్య మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు ఇన్చార్జ్ చల్లా బాబురెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబు, టిడిపి సీనియర్ నాయకుడు సీడ్ మల్లికార్జున్ నాయుడు మరియు నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగాశివపార్వతుల కళ్యాణము మహోత్సవం

- శ్రీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో 87వ వార్షికోత్సవం ఘనంగా బ్రహ్మోత్సవాలు ఊరేగింపు
- వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు మందలేముల వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో







**జమ్మికుంట ఫిబ్రవరి 01 (ప్రజావాణి):** జమ్మికుంట పట్టణంలోని ఓం నమశ్శివాయ అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంటలో 87వ వార్షికోత్సవం బ్రహ్మోత్సవాల లో భాగముగా ఈరోజు అనగా 01/02/2026 ఆదివారం రోజున శివపార్వతుల కళ్యాణము వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు మందలేముల వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ ట్రస్టీలైన కొండూరు వారి కుటుంబ సభ్యులచే అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం కన్నుల విందు గా జరిగినది తదనంతరము ఆలయ అర్చకుల చే భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగినది అనంతరము అన్నపూర్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో భక్తుల సహాయ సహకారాలతో మహా అన్నదాన కార్యక్రమము నిర్వహిం చడం జరిగినది ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన భక్తులకు పేరుపేరునా ధన్యవాదములు

## మునిసిపల్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన యర్నేనీ కుసుమ బాబు

- కోదాడ మునిసిపల్ 31వ వార్డులో గడప గడప కు ప్రచారం..
- ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ ల సహకారం తో వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ
- అమూల్యమైన ఓటు ఇవ్వాలని ఓటర్ల కు అభ్యర్థన..





**కోదాడ, ఫిబ్రవరి 01/ ప్రజావాణి:**కోదాడ మునిసిపల్ 31వ వార్డులో అవార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యర్నేనీ కుసుమ బాబు మునిసిపల్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వార్డు లో గడప గడప కు వెళ్లి ఓటర్లకు తమ ఓటు వేయాలని అభ్యర్థించారు.ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ ల సహకారం తో వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అమలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అన్నారు.వార్డు లో ఏ సమస్య ఉన్నా తప్పకుండా పరిష్కరిస్తా అన్నారు. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా నన్నారు. వార్డు లో తమ ప్రతి ఒక్కరు ఓటు వేసి అశ్వీర దించాలన్నారు. రాజకీయాల్లో పూర్తి అనుభవం ఉన్న వ్యక్తులమని , ప్రజా సేవా కోసమే పని చేస్తున్నామన్నారు.కాగా వార్డులో ఆమె ప్రచారానికి మంచి స్పందన వస్తుంది. స్థానికులు కుసుమ వెంకట్ రత్నం బాబు తమ వద్దకు వచ్చిందని ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తూ తమ పూర్తి మద్దత్తు కుసుమ బాబు, ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ లకే నని సానుకూలత వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ గుట్ట వెంకటేశ్వరస్వామి జాతర మహోత్సవం







**రాయికల్:ఫిబ్రవరి 01 (ప్రజావాణి):**రాయికల్ మండలం లోని ఇటిక్యాల గ్రామ శివారులోని అడవిలో గల గుట్టలో స్వయంభువుగా వెలసిన శ్రీ గుట్ట వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు, గ్రామస్తులు తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు.రేగుంట సాతారం,రామారావు పల్లె, గుండంపల్లి గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తు లు పాల్గొన్నారు. చిన్న పెద్ద లేకుండా అందరూ గుట్ట పైకి వెళ్లి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్,ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, గ్రామసేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రి గౌడ్,మాజీ సర్పంచులు మరిపెల్లి నారాయ గౌడ్, సామల్ల లావణ్య వేణు, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,నాయకులు మోర హన్మాండ్లు,ఏనుగు మల్లారెడ్డి,కాటిపెల్లి గంగారెడ్డి, కొమ్ముల ఆదిరెడ్డి,మిట్టపెల్లి రాంరెడ్డి, మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్, కొప్పెల మైపతిరెడ్డి, పుట్కం రాజరెడ్డి, ఓరగంటి లక్ష్మణ్, నాగిరెడ్డి నర్సారెడ్డి, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సి ఇతర ఆర్థిక డిమాండ్లపై యుటిఎఫ్ ఉద్యమం



**మన ప్రజావాణి చౌడేపల్లి ఫిబ్రవరి 01:** ప్రభుత్వ పాఠశాలలు మరియు ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా నేటి నుండి యుటిఎఫ్ ఉద్యమ బాట ఆదివారం సాయంత్రం అన్నమయ్య జిల్లా, పుంగనూరు నియోజకవర్గం, చౌడేపల్లి మండలం కార్యవర్గ సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి హేమలత అధ్యక్ష తన జరిగినది.సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు పి ఆర్ సి ఇతర ఆర్థిక డిమాండ్లపై ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తం గా ఉద్యమం చేపట్టనున్నట్టు తెలిపారు.ఈ ఉద్యమం లో చేయదలచిన దశల వారి పోరాటాలను ప్రధాన కార్యదర్శి తెలిపారు.ఈ సమావేశంలో చౌడేపల్లి మండల నూతన కమిటీని అధ్యక్షులు గా సూర్య ప్రకాష్ కార్యదర్శిగా శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి గా ఈ సహదేవయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# సిట్ నోటీసులను ఇవ్వడాన్ని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కోదాడలో భారీ బైక్ ర్యాలీ

- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం





**కోదాడ, ఫిబ్రవరి 01/ ప్రజావాణి:**కెసిఆర్ కి సిట్ నోటీసులు అందజేయడాన్ని నిరసిస్తూ, ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కోదాడలో మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కోలేక వ్యవస్థలను పూర్తిగా దుర్వినియోగం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులపై కేసులు పెడుతూ పైశాశిక ఆనందం పొందుతున్నారని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని వ్యక్తిగతంగా అగౌరవపరచడమే ఏకైక లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, చట్టాలను సైతం లెక్కచేయకుండా న్యాయవ్యవస్థను కించపరుస్తూ సిట్ నోటీసుల పేరుతో దుర్మార్గంగా వ్యవహరిస్తోందని అన్నారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రశీ కోసం నిర్విరామంగా పోరాటం చేసి రాష్టాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని అలాంటి కేసీఆర్ ను పట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఇలాంటి వాటిని సమాజం హర్షించదని ఇగ నుంచి అయినా నీ పద్ధతి మార్చుకోకపోతే ప్రజలే గట్టి గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పట్టణ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సర్వే నెం.246 భూమికి సంబంధించిన నిజమైన పట్టదారులం అసలైన భూ యజమానులం మేమే

- అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి
- మా భూమిని అక్రమంగా ఆక్రమించినమాజీ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్






**జమ్మికుంట ఫిబ్రవరి 01( ప్రజావాణి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని రామన్నపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెం. 246 భూమికి సంబంధించిన నిజమైన పట్టాదారులు మేమే పందిళ్ళ శంకర్, పందిళ్ళ మురళి, పందిళ్ళ రామా దేవి అని స్పష్టంగా అని తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్ లో ఏర్పాట చేసిన మీడియా సమావేశం లోవారుమాట్లాడుతూమేము ఎవరి మీదైనా బురద చల్లే ఉద్దేశంతో మాట్లాడటం లేదు. కానీ మాజీ ఎంపీటీసీ, మాజీ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ మా భూమిపై అక్రమంగా హక్కు చెలాయించే ప్రయత్నం చేస్తూ, మా మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు ఆయన నుంచి మాకు ప్రాణహాని ముప్పు ఉంది. వెంటనే మాకు పోలీస్ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారుపూర్తి ఆధారాలు మా వద్ద ఉన్నాయిమా భూమికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన పత్రాలు మా వద్ద ఉన్నాయి. నిన్న ఆయన చూపించిన ఆధారాలు పూర్తిగా తప్పుడునకిలీఆధారాలు. గతంలో కూడా ఇలానే భూములను అక్రమంగా ఆక్రమించిన విషయం అందరికీ తెలిసిందే. మున్సిపల్ కమిషనర్ ఈభూమికి హౌస్. పర్మిషన్ ఇవ్వలేమఅనిమాకువ్రాతపూర్వకంగాతెలియజేసినప్పటికీ, అదే భూమిపై ఆ వ్యక్తికి ఎలా హౌస్ పర్మిషన్ ఇచ్చారో అధికారులు స్పష్టత ఇవ్వాలి అని అన్నారు. తన తల్లి పేరు మీద ఉన్న పాత ఇంటి నంబర్‌ను, కొత్తగా నిర్మిస్తున్న ఇంటికి అక్రమంగా మార్పించుకున్నాడు. ఇది పూర్తిగా నిబంధనలకు విరుద్ధంవేరే భూమిని చూపిస్తూ అక్రమ నిర్మాణంబండ్లబాట పేరుతో వేరే భూమిని చూపిస్తూ మా భూమిపై అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. మా భూమి కోసం పోరాడుతున్న మమ్మల్ని రోడ్డుపై పడేలా చేసి, కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. న్యాయం కోసం వెనకడుగు వేయం తప్పు చేయనప్పుడు కేసులకు భయపడాల్సిన అవసరం లేదు. న్యాయం కోసం ఎంతవరకైనాపోరాడుతాంచట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిని ప్రజల ముందు నిలబెట్టే వరకు వెనకడుగు వేయం. అధికారులను ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, మాకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నాంఇట్టి మీడియా సమావేశంలో పందిళ్ళ శంకర్,పందిళ్ళ మురళి,పందిళ్ళ రామా దేవి తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్ మండలం లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనం..




**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఫిబ్రవరి 01:**కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని 30 గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల లో మండల బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఫోన్ టాపింగ్ విషయంలో అక్రమ కేసులు బనాయిస్తూ సిట్ అధికారులు నోటీసులు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని, అందులో భాగంగా తెలంగాణ కొట్లాడితే వచ్చిన తొలి ముఖ్యమంత్రిని అవమానకరంగా సీట్ అధికారులు పాలక పక్షానికి తొత్తుగా వ్యవహరిస్తున్నందుకు నిరసనగా ఆదివారం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా మండలంలోని కేంరాజ్ కల్లాలి గ్రామంలో మాజీ సర్పంచ్ సుంకరి వెంకన్న, శివరాజ్ దేశాయ్ ఖండేబెల్లూర్ మాజీ సర్పంచ్, గుండూర్ తాజా సర్పంచ్ సిద్ధపురే కాశీనాథ్, డోన్ గావ్ సర్పంచ్ కే. శ్రీనివాస్, లొంగన్ సర్పంచ్ నాగలిగిద్ది ఉషారాణి సదు పటేల్, జుక్కల్ మాజీ ఎంపీపీ షెట్కార్ బసవంతరావుసెట్కార్, ఇలా మండలంలోని పడంపల్లి, నాగల్ గావ్, చండేగావ్, మాదాపూర్, చిన్నగుల్లా, పెద్దగుల్లా, గుల్లతాండ, కౌలాస్, మహమ్మదాబాద్, మైబాపూర్, సాగవార్ గావ్, బస్వాపూర్, చిన్న ఏడ్గి, పెద్ద ఏడ్గి, కంటాలి, కత్తల్ వాడి, హంగర్గా, బిజ్జాల్వాడి, మధురా తండా, లాడే గావ్, తదితర గ్రామపంచాయతీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై సిట్ నోటీసులు రాజకీయ కక్షసాధింపే...పెద్ది స్వప్న

- చెన్నారావుపేటలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం.





**చెన్నారావుపేట ఫిబ్రవరి 01 (ప్రజావాణి) :**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో చెన్నారావుపేట మండల కేంద్రంలో ఆదివారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న నాయకత్వంలో బీఆర్ఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలతో ర్యాలీ నిర్వహించి, అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పెద్ది స్వప్న మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్‌పై అక్రమ కేసులు, సిట్ నోటీసులతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. తెలంగాణ సాధించిన నాయకుడిని లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయని రేవంత్ రెడ్డి, కేవలం ప్రతిపక్షాన్ని అణచివేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అంటూ రాజకీయ ప్రేరేపిత నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, ప్రధాన కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# బస్వాపూర్ ఆలయ నూతన కమిటీ ఎన్నిక



**తంగళ్ళపల్లి ప్రజావాణి ఫిబ్రవరి 01** తంగళ్ళపల్లి మండలం,బస్వాపూర్ గ్రామస్తులు నూతన ఆలయాల కమిటీని అదివారం ఎన్నుకున్నారు. దేవాలయం చైర్మన్ గా పూర్మనీ రాజశేఖర్ రెడ్డి, అధ్యక్షులు సత్తు వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు కర్నె బాలయ్య, ప్రధాన కార్యదర్శి ఎర్రోజు నాగరాజు, కోశాధికారి సజ్జనం ప్రశాంత్, కార్యదర్శి వంకాయల శివ, గుడిసెల తిరుపతి, ముఖ్య సలహాదారుడు సత్తు రామ్ రెడ్డి, గౌరవ సలహాదారులు గుడిసెల రాజయ్య, మోతే మహేష్, తాటిపాముల శ్రీనివాస్, పసుపుల ప్రవీణ్ కుమార్,పూర్మనీ భూపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాలకుర్తి సాయి, తాటిపాముల శ్రీకాంత్, ముచ్చర్ల పరశురాములు, కర్ణ సురేష్,బంటు కనకయ్య,బంటు బాలయ్య, నాగులు ఎల్లయ్య, పసుపుల వంశీ. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఇట్టి ఎన్నికకు సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. సభ్యులు పొన్నం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

# ద్విచక్ర వాహన దొంగను పట్టుకుని దేహశుద్ధి చేసిన గ్రామస్తులు

- పోలీసులకు అప్పగింత



**మన ప్రజావాణి చౌడేపల్లి ఫిబ్రవరి 1 :**మండలంలోని చారాల గ్రామపంచాయతీ, చారాల ఎస్సీ కాలనీనందు ఉదయాతూర్పం మూడు గంటల ప్రాంతంలో శివ (13) సంవత్సరాల బాలుడు టివియస్ హెవీడ్యూటీ ని తోటి సుబ్రమణ్యం ఇంటి ముందు నుండి దొంగతనం చేసుకొని, వెళ్తుండగా సుబ్రమణ్యం కుమారుడు మంజునాథ్ గేటు తీసిన సౌండ్ వచ్చిందని, వచ్చిచూడగా ఒక బాలుడు తన తండ్రి వాహనం దొంగిలించుకొని వెళ్తున్నాడని గట్టిగా కేకలు వేయగా చుట్టుప్రక్కల వారు వచ్చేసరికి అతను పారిపోవడంతో అతన్ని వెంబడించి, పట్టుకొని దేహశుద్ధి చేశారు. అతని వివరాలు అడగగా ఒక సారి చౌడేపల్లి అని, ఇంకోసారి సదుం అని, ఇంకోసారి పీలేరు అని చెప్పడం, పొంతన లేకుండా తన పేర్లు చెప్పడంతో గ్రామస్తులు దేహశుద్ధి చేయడంతో తన పేరు శివ అని, సదుం మండలం, యర్రాతివారి పల్లి అని చెప్పాడు. అనంతరం ఈ దొంగతనాలు మా మామ నవీన్, చిన్నోడు చేయమన్నాడని చెప్పారు. ఇప్పటికే సుమారు చుట్టుప్రక్కల నాలుగైదు వాహనాలు దొంగతనం చేశామని చెప్పారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు బాలుడ్ని స్టేషన్ కు తరలించారు.

# హోరా హోరీగా జరిగిన కుస్తీ పోటీలు



**టేక్మాల్ ఫిబ్రవరి 01: (మన ప్రజావాణి)** మెదక్ జిల్లాఅందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామం తుంబురీశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా అదివారం గ్రామ సర్పంచ్, నిరుడి దాస్, ఉప సర్పంచ్, ఎంపీ సుధాకర్, ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. కోబ్బరికాయ కుస్తీతో మొదలుకొని 5 తులాల వెండి కడేం కుస్తి వరకూ అంగరంగా వైనవంగ కుస్తీ పోటీలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మల్లయోదులు కుస్తీ పట్టడం జరిగింది. ఈ కుస్తీ పోటీలకు మహారాష్ట్ర కర్ణాటక నాందేడ్ నిజామాబాద్ జహీరాబాద్ మెదక్ తో పాటు వివిధ ప్రాంతాల నుంచి మల్లాయోధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. చివరి కుస్తీ మహారాష్ట్ర దేగ్లూర్ కు చెందిన ఓంకార్ కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం అంతపుర్ గ్రామానికి కు చెందిన గంగాధర్ మల్లయోధుల కుస్తీ హటరీరా హటరీరుగా కొనసాగింది. చివరకు అంతపురంకు చెందిన గంగాధర్ పైల్వాన్ కుస్తీ గెలుపొందాడు. గెలుపొందిన కుస్తీ పైల్వాన్ కు సర్పంచ్ నిరుడి దాస్, ఉప సర్పంచ్, ఎంపీ సుధాకర్ చేతుల మీదుగా పూల మాల వేసి 5 తులాల వెండి కడెం బహూకరించాడు. అనంతరం తుంబురీశ్వర స్వామిని దర్శించుకుని దివెనలు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో వార్డు మెంబర్లు శ్రీహరి, దేవసాయం, చత్రపతి శివాజీ యూత్ సభ్యులు, ప్రవీణ్ పటేల్, వెంకట్,గ్రామ పెద్దలు, రాఘవేంద్రర్, రాములు,నర్సింలు, కృష్ణ మూర్తి, రమేష్, రాజు, ముత్యం, మల్లేశం,శ్రీరాములు, రామకృష్ణ, వివిధ గ్రామాల ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పినపాకలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**మన ప్రజావాణి ప్రతినిధి పినపాక నియోజక వర్గం, ఫిబ్రవరి 2 :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం చింతిర్యాల కాలనీ గ్రామపంచాయతీలో ఆదివారం పినపాక నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అపర భగీరథుడు కేసీఆర్ గారికి సిట్ నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. పాలన చేతకాక ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. ప్రజలు త్వరలోనే ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముసలి వారికి రూ. 4,000 పెన్షన్, వికలాంగులకు రూ. 6,000 పెన్షన్, కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం, రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు రూ. 12 వేల భృతి, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో ప్రతిపక్షంలో ఉన్న టీఆర్ఎస్ పార్టీ పోరాటానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొరసా అలివేలు, మండల నాయకుడు పిట్ట శ్రీనివాసరావు, యూత్ నాయకులు సామంత్ సందీప్, శశికుమార్, శ్రీధర్, బందెల లక్ష్మణ్, కార్యకర్తలు లాజర్, సామెల్, పురుషోత్తం, గబ్బర్‌తో పాటు మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఐదవ వార్డులో బి ఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం.




**కోదాడ, ఫిబ్రవరి 01/ ప్రజావాణి:**కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు లో ఇంటింటి ప్రచారం లో అభ్యర్థి కందుల చంద్ర శేఖర్ విజయం కోసం ఓట్లు అభ్యర్థించిన బి అర్ ఎస్ నాయకులు వనపర్తి లక్ష్మి నారాయణ మాట్లాడూతూ ఈ వార్డ్ అభివృద్ధి బి అర్ ఎస్ తో నీ సాధ్యం అని ప్రతి ఒకరు చంద్రశేఖర్ కి ఓటు వేయాలి అని కోరారు.

సోమవారం, ఫిబ్రవరి 02, 2026

మన సమర్థ ప్రజావాణి తెలుగు డైలీ



# ముస్లిం సమాజానికి కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

● చెన్నారావుపేట యువజన కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మహమ్మద్ ఆసిఫ్ డిమాండ్.



**చెన్నారావుపేట ఫిబ్రవరి 1 (ప్రజావాణి)**:వీణవంకలో సమ్మక్క-సారలక్క జాతర సందర్భంగా విధుల్లో ఉన్న పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐవైసీ (ఐజ) చెన్నారావుపేట మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మహమ్మద్ ఆసిఫ్ డిమాండ్ చేశారు.జిల్లా పోలీస్ అధికారిని ఉద్దేశించి తుర్కోడు అంటూ ముస్లిం సమాజాన్ని కించపరిచేలా మాట్లాడటం సిగ్గుచేటని ఆసిఫ్ మండిపడ్డారు. తక్షణమే ముస్లింలకు ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు విధి నిర్వహణలో ఉండగా, ఒక ఎమ్మెల్యే హోదాలో ఉండి వీధి రౌడీలా ప్రవర్తించడం సరికాదన్నారు.గతంలో ఎన్నికల ప్రచారంలో ఆత్మహత్య చేసుకుంటానని ప్రజలను నమ్మించి గెలిచారని, ఇప్పుడు అధికారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ తన నేర చరిత్రను చాటుకుంటున్నారని విమర్శించారు.వచ్చే ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకుని ముస్లిం మైనారిటీల ఓట్లు అడుగుతారని ఆసిఫ్ ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి మత విద్వేషాలు రెచ్చగొడుతున్న కౌశిక్ రెడ్డిని చట్టపరంగా శిక్షించాలని కోరారు.

# శ్రీ రామ రైతు సంఘం సభ్యుడికి కన్నీటి వీడ్కోలు

● ఆర్థిక సాయంగా పదివేల రూపాయలు అందజేత.



**చెన్నారావుపేట ఫిబ్రవరి 1 (ప్రజావాణి):** చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన ఎదురబోయిన వీరయ్య శ్రీరామ రైతు సంఘం సభ్యుడు గుండెపోటుతో ఇటీవల మరణించారు. ఆయన మృతి పట్ల సంఘం తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పర్ష కుమారస్వామి వీరయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు .అనంతరం, వీరయ్య కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం సంఘం తరపున పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కుండే కుమారస్వామి, మండల మల్లయ్య, బొనగాల రమేష్, ఎదురబోయిన సతీష్, లక్క ఇంద్రయ్య, బండి ఉపేందర్, దొంతి సతీష్, ముందు సుధాకర్, మంద రమేష్, ఆడప సత్తయ్య, పర్ష చిన్న కుమారస్వామి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల భరోసా


● ఆర్థిక సహాయంగా 11,800 రూపాయల నగదు, 60 కేజీల బియ్యాన్ని అందజేశారు.



**చెన్నారావుపేట ఫిబ్రవరి 1 (ప్రజావాణి):** మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త గుంటి వెంకటమ్మ అనారోగ్యంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వెంకటమ్మ కుటుంబానికి ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. వెంకటమ్మ మృతితో పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆమె సోదరుడు, సీనియర్ నాయకుడు ముత్యం భద్రయ్యను పరామర్శించి ధైర్యం చెప్పారు.గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ ఆధ్వర్యంలో 60 కేజీల బియ్యం పంపిణీ చేశారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి సేకరించిన రూ. 11,800/- నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, గ్రామ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ సహా పలువురు సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ లో గ్రంథాలయాన్ని ప్రారంభించిన సర్పంచ్ సాంబారి భారతమ్మ





**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):**విద్యార్థినీ విద్యార్థులు, గ్రామ యువకులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలనీ ముల్కనూర్ సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య అన్నారు. చిగురుమామిడి మండలం ముల్కనూర్ గ్రామంలో ఆదివారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ... విద్యార్థినీ విద్యార్థులు గ్రామ యువకులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని, పుస్తక పఠనం ద్వారా మానసిక వికాసాన్ని కొత్త కొత్త విషయాల పై అవగాహన మంచి మార్గంలో నడిచేందుకు ఎంతగానో బాటలు వేస్తుంది అని సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య అన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులలో మొదటిసారి గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి గ్రంథాలయాన్ని అందుబాటు లోకి తీసుకురావడంలో సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం గార్లకు సర్పంచ్ గారు కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పైడిపల్లి వెంకటేష్, వార్డు సభ్యులు రజాక్, సుప్రీత్,తిరుపతి, రాము, చంద్రశేఖర్, కీర్తన, విజయలక్ష్మి, లత, రేణుక, మాజీ ఉపసర్పంచ్ కయ్యం తిరుపతి, గ్రామ నాయకులు బుర్ర తిరుపతి గౌడ్ ,యూత్ నాయకులు హరీష్ ప్రశాంత్, రవి, శ్రీకాంత్, అశోక్, సది, సత్తయ్య, వెంకటి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఖమ్మం లోఅ భివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

● ఖమ్మం నగర "అభివృద్ధికి" కట్టుబడి ఉన్నాం
● మంత్రి తుమ్మల వెల్లడి...!







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**శనివారం నగరంలోని 6, 7 డివిజన్లలో కోటీ యాభై లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగర జనాభా ఐదు లక్షలతో శరవేగంగా విస్తరిస్తోందని, అందుకనుగుణంగా రహదారులు, త్రాగునీరు, మౌళిక సదుపాయాల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. చేపట్టిన పనులు పది కాలాలపాటు ఉపయోగపడేటట్టుగా చూడాలన్నారు. ప్రజలు సుఖశాంతులతోటి సంతోషంగా ఉండాలంటే మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం లేకుండా, నీరు నిల్వకుండా చూడాలని అన్నారు.విద్యా, వైద్య సౌకర్యాలు రాష్ట్రంలో ఎక్కడా లేనటువంటి విధంగా ఖమ్మం లో ఉన్నాయన్నారు. దేశంలో పేరున్న స్వామి నారాయణ విశ్వవిద్యాలయం మన దగ్గరనే ఏర్పాటు చేశామన్నారు. మెడికల్ కాలేజీ కూడా రేపు రాబోయే కొద్ది రోజుల్లో ముఖ్యమంత్రి తోటి ప్రారంభోత్సవం చేస్తారని, అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎంతవరకు వీలు ఉంటే అంతవరకు అభివృద్ధి చేస్తున్నామన్నారు. మౌలిక వసతులకు పెద్ద పీట వేస్తున్నామని, డ్రైనేజీ, అండర్ డ్రైనేజ్ కు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రోడ్లు వెడల్పు చేస్తేనే అభివృద్ధి జరుగుతుందని మంత్రి అన్నారు. గోశాల కు రోడ్డు వెడల్పు చేస్తామని తెలిపారు.ప్రజలందరూ సుఖశాంతులతో సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నట్టు మంత్రి అన్నారు.హైదరాబాద్ కంటే ఆసుపత్రులు,విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. ఖమ్మం లో నివసించాలని ఆంధ్ర వాళ్ళు కూడా ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. రహదారులు, డ్రైనేజీ ప్రధాన సమస్యలని గుర్తించి అమృత్ పథకం కింద రూ. 200 కోట్లు, యూజీడీ కింద రూ.250 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. కొత్తగా విలీనమైన పంచాయతీల్లో రహదారులు, డ్రైన్లు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని మంత్రి అన్నారు. రహదారుల విస్తరణ, డ్రైనేజీ పనులు పక్కాగా దీర్ఘకాలం ఉపయోగపడేలా చేస్తామని తెలిపారు.ప్రతి ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. విద్య, వైద్యం మెరుగ్గా ఉండటంతో ఇతర జిల్లాల ప్రజలు కూడా ఖమ్మంలో స్థిరపడుతున్నారని అన్నారు.ఖమ్మాన్ని శుభ్రమైన పట్టణంగా, సౌకర్యాలున్న నగరంగా అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఖమ్మం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ అభ్యర్థులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి జూమ్ మీటింగ్

- ఎన్నికల సన్నద్ధంపై అభ్యర్థులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి
- అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం పాటించాం
- ఇంటింటి ప్రచారం చేపట్టి ప్రతి ఓటర్ ను కలవాలి
- మీరు గెలిస్తే.. నేను గెలిచినట్టే..





**నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1 (ప్రజావాణి):**నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ అభ్యర్థులతో మాట్లాడుతూ అభ్యర్థులఖరారులో కాంగ్రెస్ పార్టీ సామాజిక వర్గాల వారిగా సామాన్యాయం పాటించడంతో పాటు బీసీలకు పెద్దపీట వేశామని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులతో ఆదివారం మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి జూమ్ మీటింగ్ నిర్వహించారు.ఎన్నికల సన్నద్ధంపై అభ్యర్థులకు దిశా నిర్దేశకం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మీరు గెలిస్తే.. నేను గెలిచినట్టే..మీ గెలుపు..నా గెలుపు..పేద వాళ్ల గెలుపు అని తెలిపారు.48 కి 48 మంది కార్పొరేటర్లు తెలిస్తే నల్లగొండ అభివృద్ధికి ఎన్ని నిధులైన తీసుకువస్తానని అన్నారు.లిబీసీలకు 70శాతం సీట్లు కేటాయించాం..నల్లగొండ టికెట్ కేటాయింపులో రాష్ట్రానికి ఆదర్శగా ఉన్నదని వెల్లడించారు.అన్ని వర్గాల వారిని కలుపుకొని ముందుకు వెళ్లి విజయం సాధించాలని కోరారు.మీరు గెలిచి రండి...అభివృద్ధి నాకు వదిలేయండి అని మంత్రి పేర్కొన్నారు. లినల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో అన్ని సీట్లు గెలిస్తే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని అడిగి ఎన్ని నిధులు అయినా తెస్తానని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ నుంచి కార్పొరేటర్ అభ్యర్థుల గెలుపు ద్వారా పేద ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రజల దగ్గరికి ఓట్ల కోసం ఎట్లా పోతామో...వారి మంచి చెడులో కూడా అంతే భాగస్వామ్యం కావాలని సూచించారు.లిపేదవారికి కష్టమొస్తే..నా కళ్లలో నీళ్లు నీళ్లు తిరుగుతాయని తెలిపారు. 30ఏళ్లుగా నా నల్లగొండ ప్రజలకు నేనేంటో తెలుసు,నల్లగొండ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానని,ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేలా చేస్తానని తెలిపారు.ప్రతి ఓటరును కలవండి..వారికి భరోసా ఇవ్వాలని కోరారు.నల్లగొండ లో నేను ఉండగా అశాంతికి తావు ఉండదని స్పష్టం చేశారు.అధికార పార్టీ కార్పొరేటర్లు గెలిస్తే నా దగ్గరికి వచ్చి అభివృద్ధి, సంక్షేమ పనులు చేసుకోవచ్చని తెలిపారు. ఇవాళ పేపర్లో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న కథనం చూసి చలించిపోయానని ఆవేదన వ్యక్తం చేశారు.వారు రావి నారాయణ రెడ్డి గ్రామస్థులు అని,వారి కష్టం తెలిస్తే సాయం చేసేవాడిని అన్నారు.ఇంటర్మీడియట్ చదివే పిల్లలతో కలసి సూసైడ్ చేసుకున్నారని తెలిసి చాలా బాధ వద్దానని మంత్రి పేర్కొన్నారు.పేద వాళ్ళ బాధలు ఏంటో నాకు తెలుసని...అట్లాంటి బాధలు నాకు తెలియాలంటే మీరు మీ డివిజన్లలో ప్రతి నిధులుగా ఎన్నిక కావాలని తెలిపారు.పేద ప్రజలకు మేలు చేయడం కోసమే మీరు కార్పొరేటర్లుగా ఎన్నిక కావాలని అన్నారు ఖచ్చితంగా అన్ని స్థానాల్లో విజయం సాధించాలని కార్పొరేటర్ అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ జూమ్ మీటింగ్ లో నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, నల్లగొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కార్పొరేటర్ అభ్యర్థులు, పలువురు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ చాలా క్రమశిక్షణ కలిగిన పార్టీ :మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**మన ప్రజావాణి మదనపల్లి ఫిబ్రవరి 01:**రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఆదివారం మదనపల్లె పర్యటనకు విచ్చేయుచున్న సందర్భంగా మదనపల్లి నియోజకవర్గ టిడిపి నాయకులు,కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై మంత్రివర్యులకు క్రేన్ సహాయంతో భారీ గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. మంత్రిమంత్రి రాంప్రసాద్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చాలా క్రమశిక్షణ గల పార్టీ 175 నియోజకవర్గాలు ఉంటే ఈరోజు సుమారుగా కూటమితో కలిపి 11 మినహాయించి అన్ని సీట్లలో మేమే ఉన్నాం తప్పకుండా తంబళ్లపల్లి నియోజకవర్గం కి కూడా మంచి నాయకత్వ లక్షణాలున్న ఇన్చార్జిను పెట్టడం జరుగుతుంది. అలాగే స్థానిక జిల్లా మంత్రిగా ఒకటి చెప్తున్నా గత 20 నెలలుగా నా మంత్రి హోదాలో నా దగ్గరికి వచ్చే ప్రతి కార్యకర్తకు వారికి చేయవలసిన పనులు సక్రమంగా చేస్తున్నాను. ఈరోజు చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశం కేవలం మంత్రులు ఉండే నియోజకవర్గం ఎమ్మెల్యేలు ఉండే నియోజకవర్గాలు కాదు ఏ స్థానాలు పోటీపడి స్వల్ప మెజార్టీతో ఓడిపిన స్థానాల్లో కూడా బలోపేతం చేసి రేపు వచ్చే ఎన్నికల్లో పూర్తి మెజార్టీతో గెలవాలి అలాగే దగ్గర లోనే శుభవార్త వింటారు, తప్పకుండా అందరికీ కలుపుకొని పోయే ఇంచార్జి నియమించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది కేవలం మంత్రులు ఉండే నియోజకవర్గం ఎమ్మెల్యేలు ఉండే నియోజకవర్గాలు కాదు ఏ స్థానాలు పోటీపడి స్వల్ప మెజార్టీతో ఓడిపిన స్థానాలను కూడా బలోపేతం చేసి రేపు వచ్చే స్థానిక ఎన్నికల్లో పూర్తి మెజార్టీతో గెలవాలి అలాగే స్థానిక సంస్థల్లో పట్టు సాధించాలని ఉద్దేశంతో పని చేయాలని కార్యకర్తలకు ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో పుంగనూరు ఇన్చార్జ్ చల్లా బాబు,తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబు,టిడిపి సీనియర్ నాయకుడు సీడ్ మల్లికార్జున్ నాయుడు మరియు నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కెసిఆర్ కు సీట్ నోటీసుల పై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన...



**దేవరకద్ర నియోజకవర్గం:** బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీ చేయటాన్ని నిరసిస్తూ రాష్ట్ర అధినాయకత్వం సూచన మేరకు ఆదివారం దేవరకద్ర మండల కేంద్రంలోని పాత బస్టాండ్ దగ్గర బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలో భాగంగానే పోలీసులు నోటీసులు జారీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసుల పేరుతో నాటకాలు ఆడుతుందని విమర్శించారు. ఈ సర్కార్ కు రానున్న కాలంలో ప్రజలే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొండారెడ్డి, శ్రీకాంత్ యాదవ్, నరేందర్ రెడ్డి, చలమారెడ్డి, యుగంధర్ రెడ్డి, కర్ణం రాజు, వెంకట్ రాములుతో పాటు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## అండర్ 19 ప్రపంచ కప్: పాకిస్థాన్‌తో మ్యాచ్ మరోసారి విఫలమైన వైభవ్ సూర్యవంశీ

అండర్ 19 ప్రపంచ కప్‌లో భాగంగా పాకిస్థాన్‌తో టీమిండియా తలపడుతోంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కి దిగిన టీమిండియా.. కాస్త తడబడుతోంది. అయితే యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఔట్ అయిన తీరు ప్రస్తుతం చర్చనీయాంశం అయింది. ప్రత్యర్థి ఎవరైనా తన భారీ షాట్లతో విరుచుపడే వైభవ్.. పాక్‌తో మ్యాచ్ అనగానే కాస్త తడబడతాడు. అదే సీన్ మళ్లీ ఇప్పుడు కూడా రిపీట్ అయింది. అయితే ప్రస్తుతం మ్యాచ్(ఖఅఎవతీ 19 ఔజ 2026)లో ఒకే బంతికి రెండుసార్లు ఔట్ అయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నా.. ఆ అదృష్టాన్ని కాసేపు కూడా నిలబెట్టుకోలేకపోయాడు.అండర్ 19 ప్రపంచ కప్‌లో భాగంగా పాక్‌తో జరుగుతోన్న కీలక పోరులో వైభవ్(ఖుఅఎష్ఖుజ ాాబతీఖుఝుఎంష్త్రఱ) ఆదిలో తనదైన శైలిలో మెరుపులు మెరిపించాడు. కేవలం 22 బంతుల్లోనే 5 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 30 పరుగులు సాధించి దూకుడుగా కనిపించాడు. అయితే 8వ ఓవర్‌లో జరిగిన డ్రామా గురించే ప్రస్తుతం చర్చ అంతా! పాక్ బౌలర్ మహమ్మద్ సయ్యం వేసిన ఆ ఓవర్ మూడో బంతికి వైభవ్ పుల్ షాట్ ఆడబోయాడు. బంతి బ్యాట్ పైభాగంలో తగిలి గాల్లోకి లేచింది. షార్ట్ మిడ్ వికెట్ వద్ద ఉన్న పాక్ ఫీల్డర్ హుజైఫాకు అది చాలా సులువైన క్యాచ్. కానీ అతను దాన్ని నేలపాలు చేశాడు.అయతే క్యాచ్ డ్రాప్ అవ్వగానే వైభవ్ రన్ కోసం పరిగెత్తాడు. నాన్ స్ట్రైకర్ ఆరోన్ జార్జ్ నిరాకరించడంతో వెనక్కి తిరగాల్సి వచ్చింది. అప్పటికే ఫీల్డర్ బంతిని వికెట్ల వైపు విసిరాడు. అక్కడ వికెట్ కీపర్ లేకపోవడం, డైరెక్ట్ హిట్ అవ్వకపోవడంతో వైభవ్ తృటిలో రనౌట్ ప్రమాదం నుంచి కూడా తప్పించుకున్నాడు. అంటే ఒక్క బంతిలోనే అతనికి రెండుసార్లు లైఫ్ దొరికింది. స్టేడియంలోని అభిమానులంతా వైభవ్ ఇక పాకిస్థాన్‌ను ఆడేసుకుంటాడని ఆశపడ్డారు. కానీ ఆ అదృష్టం ఎక్కువ సేపు నిలవలేదు. ఆ తర్వాతి బంతికే వైభవ్ అనవసరమైన షాట్‌కు ప్రయత్నించి వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఈ షాక్ నుంచి భారత్ తేరుకోకముందే అదే ఓవర్ చివరి బంతికి కెప్టెన్ ఆయుష్ మ్హాత్రే కూడా ఔట్ అయ్యాడు. ఆ తర్వాతి ఓవర్లోనే ఆరోన్ జార్జ్ క్లీన్ బౌల్డ్ అవ్వడంతో భారత్ కేవలం 47 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.మరోవైపు 32 ఓవర్లకు టీమిండియా 4 వికెట్లు కోల్పోయి 147 పరుగులు చేసింది. వేదాంత్ త్రివేది(53లి) హాఫ్ సెంచరీ చేశాడు. మరో ఎండ్‌లో అభిజ్ఞాన్ కుందు(16లి) కొనసాగుతున్నాడు

# టీ20 ప్రపంచకప్‌నకు ముందే ఆ 4 సమస్యలకు దొరికిన పరిష్కారం




2026 టీ20 ప్రపంచ కప్‌నకు ముందు టీమ్ ఇండియా తమ ఆటతీరును, శైలిని గణనీయంగా మార్చుకుంది. న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ముగిసిన తర్వాత, జట్టు ముందున్న నాలుగు ప్రధాన సమస్యలకు విజయవంతంగా పరిష్కారం లభించిందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మార్పులు జట్టుకు, అభిమానులకు పెద్ద ఊరటనిచ్చాయి. 1. ఓపెనర్లపై క్లారిటీ.మొదటి సమస్య జట్టు ఓపెనర్లు ఎవరనే దానిపై ఉన్న అనిశ్చితి నెలకొంది. సిరీస్‌కు ముందు ఇషాన్ కిషన్‌ను జట్టులోకి తీసుకోవడంతో, సంజూ సామ్సన్ భవిష్యత్తుపై ప్రశ్నలు తలెత్తాయి. అయితే, సిరీస్ పూర్తయ్యేసరికి సంజూ సామ్సన్ తన స్థానాన్ని కోల్పోయాడు. ఐదవ టీ20లో ఇషాన్ కిషన్ వికెట్ కీపింగ్ చేయడంతో, 2026 టీ20 ప్రపంచ కప్‌నకు ఇషాన్ కిషన్ మొదటి ఛాయిస్ వికెట్ కీపర్, ఓపెనర్‌గా ఉంటాడని స్పష్టమైన సంకేతం లభించింది. ఇది ఓపెనర్ల సమస్యకు స్పష్టమైన పరిష్కారం. 2. తిలక్ వర్మపై సందేహాలు.రెండవ సమస్య యువ బ్యాట్స్‌మన్ తిలక్ వర్మ స్థితి. అతను ఎప్పుడు జట్టులోకి వస్తాడు, అతని పాత్ర ఏమిటని అనేకమంది ఆలోచించారు. ఇప్పుడు తిలక్ వర్మ వార్మప్ మ్యాచ్‌లకు సిద్ధంగా ఉన్నాడు. అతను ఫిట్‌నెస్ టెస్ట్‌ను విజయవంతంగా పూర్తి చేశాడని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జూజు) ధృవీకరించింది. తిలక్ వర్మ జట్టులోకి తిరిగి వస్తే, అతను వన్-డౌన్ స్థానంలో ఆడతాడు. ఇది ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా కొనసాగుతాడని మరింత ధృవీకరిస్తుంది, తద్వారా జట్టు బ్యాటింగ్ ఆర్డర్‌కు స్థిరత్వం వస్తుంది. 3. సూర్యకుమార్ ఫాం.మూడవది, స్టార్ బ్యాట్స్‌మన్ సూర్యకుమార్ యాదవ్ ఫామ్‌కు సంబంధించిన ఆందోళనలు. గత కొంతకాలంగా సూర్యకుమార్ యాదవ్ రన్స్ చేయడంలో ఇబ్బంది పడుతున్నాడని, జట్టుకు భారంగా మారుతున్నాడని చాలామంది భయపడ్డారు. అయితే, 2026 జనవరి నెలలోనే అతను 2025 మొత్తం సాధించిన రన్స్‌కంటే ఎక్కువ రన్స్ చేసి పూర్తి ఫామ్‌లోకి తిరిగి వచ్చాడు. అతను సరైన సమయంలో ఫామ్‌లోకి రావడం జట్టుకు చాలా సానుకూల అంశం, ఇది అభిమానుల ఆందోళనలను తొలగించింది. 4. టీమిండియా అప్రోచ్.చివరగా, 2026 ం20 ప్రపంచ కప్‌కు టీమ్ ఇండియా అప్రోచ్ ఎలా ఉంటుందనే దానిపై ఉన్న సందేహాలు తొలగిపోయాయి. గతంలో, ఒక మూడు-నాలుగు సంవత్సరాల క్రితం, పవర్ ప్లేలో రెండు వికెట్లు పడితే టీమ్ ఇండియా రన్ రేట్‌ను నెమ్మది చేసి, 160-170 లక్ష్యంగా ఆడేది. అయితే, ఇప్పుడు జట్టు విధానం పూర్తిగా దూకుడుగా మారింది. వికెట్లు పడుతున్నప్పటికీ, బ్యాట్స్‌మెన్‌లు పరుగులు చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 200 పైన టార్గెట్ సెట్ చేయడం, అవసరమైతే రికార్డులను బద్దలు కొట్టడం అనే లక్ష్యంతో ప్రతి బ్యాట్స్‌మెన్ ఆడుతున్నాడు. సిక్స్‌లు, ఫోర్‌లు కొట్టడానికి వెనుకాడడం లేదు. టీమ్ ఇండియా ఈ దూకుడు విధానాన్ని చూసిన తర్వాత, ఇతర జట్లు ఖచ్చితంగా వణికిపోతాయి. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు వేసుకోవాల్సిన ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## టీ20 ప్రపంచ కప్ హిస్టరీలో 8 భారీ సెంచరీలు నంబర్ వన్ ప్లేస్ ఎవరిదో తెలుసా



2026 టీ20 ప్రపంచ కప్ కోసం రంగం సిద్ధమైంది. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నమెంట్‌లో 20 జట్లు టైటిల్ కోసం పోటీపడతాయి. మొదటి టీ20 ప్రపంచ కప్ 2007లో జరిగింది. అప్పటి నుంచి ఈ టోర్నమెంట్‌లో 11 సెంచరీలు నమోదయ్యాయి బ్రెండన్ మెకల్లమ్ (న్యూజిలాండ్): 2012 టీ20 ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్‌పై 58 బంతుల్లో 123 పరుగులు చేశాడు. 11 ఫోర్లు, 6 సిక్సర్లతో ఊచకోత కోశాడు. ఈ మ్యాచ్ పల్లికల్‌లో జరిగింది.క్రిస్ గేల్ (వెస్టిండీస్): 2007లో జరిగిన తొలి టీ20 ప్రపంచ కప్‌లో దక్షిణాఫ్రికాపై ఎడమచేతి వాటం ఓపెనర్ క్రిస్ గేల్ 57 బంతుల్లో 117 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ జోహన్నెస్‌బర్గ్‌లో జరిగింది.అలెక్స్ హేల్స్ (ఇంగ్లాండ్): ఈ డాషింగ్ ఇంగ్లాండ్ ఓపెనర్ 2014లో శ్రీలంకపై 64 బంతుల్లో అజేయంగా 116 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ చట్టోగ్రామ్‌లో జరిగింది.అహ్మద్ షెహజాద్ (పాకిస్తాన్): 2014లో మీర్పూర్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్‌పై పాకిస్తాన్ మాజీ ఓపెనర్ అహ్మద్ షెహజాద్ 62 బంతుల్లో అజేయంగా 111 పరుగులు చేశాడు.రిలే రస్సో (దక్షిణాఫ్రికా): సిడ్నీలో జరిగిన 2022 టీ20 ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్‌పై ఆఫ్రికన్ జట్టుకు చెందిన ఈ స్టార్ బ్యాట్స్‌మన్ 56 బంతుల్లో 109 పరుగులు చేశాడు.గ్లెన్ ఫిలిప్స్ (న్యూజిలాండ్): సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన 2022 టీ20 ప్రపంచ కప్‌లో శ్రీలంకపై స్టార్ కివీస్ క్రికెటర్ గ్లెన్ ఫిలిప్స్ 64 బంతుల్లో 104 పరుగులు చేశాడు.తమీమ్ ఇక్బాల్ (బంగ్లాదేశ్): 2016లో ధర్మశాలలో జరిగిన టీ20 ప్రపంచ కప్‌లో ఓమన్‌పై బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ 63 బంతుల్లో అజేయంగా 103 పరుగులు చేశాడు.జోస్ బట్లర్ (ఇంగ్లండ్): సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన 2022 టీ20 ప్రపంచ కప్‌లో శ్రీలంకపై స్టార్ కివీస్ క్రికెటర్ గ్లెన్ ఫిలిప్స్ 64 బంతుల్లో 104 పరుగులు చేశాడు.

# బడ్జెట్ డే స్టాక్ మార్కెట్ పరిస్థితి ఎలా ఉందంటే




కేంద్ర బడ్జెట్ 2026-27 సమర్పణ ముందు భారత ఈక్విటీ మార్కెట్లు ఫ్లాట్‌గా ట్రేడవుతున్నాయి. ఇండియా ఎ×శ 4.5 శాతానికి పైగా పెరగగా, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల అమ్మకాల నేపథ్యంలో మార్కెట్లు అస్థిరంగా ఉంటాయని నిపుణులు అంచనా. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తొలిసారి ఆదివారం బడ్జెట్ సమర్పిస్తున్నారు.కేంద్ర బడ్జెట్ కంటే ముందు ఫిబ్రవరి 1 (ఆదివారం)న భారత ఈక్విటీ మార్కెట్లు ఫ్లాట్‌గా ట్రేడవుతున్నాయి. అలాగే ప్రారంభ ట్రేడింగ్‌లో ఇండియా ఎ×శ 4.5 శాతానికి పైగా పెరిగింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిరంతర అమ్మకాల మధ్య షేర్ మార్కెట్లు అస్థిరంగా ఉంటాయని నిపుణులు భావిస్తున్నారు. 30-షేర్ల సెన్సెక్స్ 119.19 పాయింట్లు తగ్గి 82,388.97 వద్ద ప్రారంభమవగా, నిఫ్టీ 13.1 పాయింట్లు జోడించి 25,333.75 వద్ద ప్రారంభమైంది.గత ట్రేడింగ్ సెషన్‌లో సెన్సెక్స్ 82,269.78 వద్ద, నిఫ్టీ 50 25,320.65 వద్ద ముగిశాయి. కాగా ఈ రోజు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదవ బడ్జెట్‌ను సమర్పించనున్నారు. ఆదివారం నాడు ఏప్రిల్ 2026 నుండి మార్చి 2027 ఆర్థిక సంవత్సరం (2026-27) బడ్జెట్‌ను సమర్పించడం స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిది. 2026 బడ్జెట్ వృద్ధి వేగాన్ని కొనసాగించడానికి, ఆర్థిక క్రమశిక్షణను కొనసాగించడానికి, ఖూ సుంకాలతో సహా ప్రపంచ వాణిజ్య ఘర్షణల నుండి ఆర్థిక వ్యవస్థను రక్షించగల సంస్కరణలను కలిగి ఉండటానికి చర్యలను ఆవిష్కరిస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో నేటి ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌లో నిపుణులు అస్థిరంగా ఉంటారని భావిస్తున్నారు.


## కంపెనీల మాయాజాలం.. పేరుకు రూ.18 లక్షల ప్యాకేజీ చేతికి ఇచ్చేది కేవలం రూ.6 లక్షలు! అది ఎలాగంటే




ఈ మధ్యకాలంలో ఐటీ రంగంలో భారీ ప్యాకేజీతో పలు కంపెనీలు యువతను హైర్ చేసుకుంటున్నాయి. ఆ నంబర్లు చూస్తుంటే.. మతి పోతుంది. ఏకంగా రూ.12 లక్షలు, రూ.15 లక్షలు, రూ.18 లక్షల ప్యాకేజీ అంటూ ఊదరగొడుతున్నాయి. కానీ వీటి వెనుక ఓ మాయాజాలం ఉంది. ఆఫర్ లెటర్‌పై ముద్రించిన లక్షలు తరచుగా ఆకర్షణీయంగా ఉంటాయి, కానీ పూర్తి మొత్తం వాస్తవానికి వారి బ్యాంక్ ఖాతాకు చేరుతుందా? అంటే చేరదు. ఇటీవల ఒక స్టార్టప్ వ్యవస్థాపకుడు లింక్డ్‌ఇన్‌లో కఠినమైన వాస్తవాన్ని వెల్లడించాడు. కంపెనీలు అధిక జుజ చూపించి అభ్యర్థులను ఎలా ఆకర్షిస్తాయి, వాస్తవ జీతం ఎలా ఉంటుందో వివరించాడు.రూ.18 లక్షల ఆఫర్ గురించి షాకింగ్ నిజంబ్లాక్స్ బ్లాక్ వ్యవస్థాపకుడు సాహిల్ ఠాకూర్ ఇటీవల సోషల్ మీడియాలో ఒక సంఘటనను పంచుకున్నారు. ఇది కార్పొరేట్ ప్రపంచంలో జీతాల నిర్మాణాల గురించి కొత్త చర్చకు దారితీసింది. తన విద్యార్థులలో ఒకరి కథను ఆయన వివరించారు, వారికి స్టార్టప్ నుండి సంవత్సరానికి రూ.18 లక్షల (ప్రూూ) ఉద్యోగ ఆఫర్ లభించింది. ఈ సంఖ్య ఒక కొత్త విద్యార్థికి ఆకట్టుకునేలా అనిపించవచ్చు.సాహిల్ ఠాకూర్ ఈ ఆఫర్‌ను లోతుగా పరిశీలించినప్పుడు, ఈ 18 లక్షల రూపాయల ప్యాకేజీ వాస్తవానికి పలు షరతులతో కూడి ఉంటుంది. ఆఫర్ వివరణాత్మక విశ్లేషణలో ఉద్యోగి స్థిర మూల జీతం సంవత్సరానికి రూ.6 లక్షలు మాత్రమే అని తేలింది. దీని అర్థం నెలకు రూ.50,000 మాత్రమే అతని ఖాతాలో జమ అవుతాయి. మిగిలిన రూ.12 లక్షలు వేరే ఖర్చుల్లో కంపెనీ ఖాతాలోనే ఉండిపోతాయి.పనితీరు బోనస్‌ల భ్రమకంపెనీలు జీతం పెంచడానికి వివిధ లొసుగులను ఎలా జోడించాయో వివరించారు. రూ.18 లక్షల్లో రూ.4 లక్షలు "పనితీరు బోనస్" గా కేటాయిస్తారు. ఉద్యోగి తమ లక్ష్యంలో 120 శాతం సాధించినట్లయితే మాత్రమే ఈ బోనస్ చెల్లిస్తారు. వాస్తవమేమిటంటే ఈ లక్ష్యాలను నిర్వాహకులు నిర్దేశిస్తారు. అవి చాలా కష్టంగా ఉంటాయి.షేర్లుజీతం ప్యాకేజీని గణనీయంగా పెంచడానికి రూ.5 లక్షల విలువైన జుూూా లు (ఉద్యోగుల స్టాక్ ఎంపికలు) కూడా యాడ్ చేస్తారు. ఇవి కంపెనీ షేర్లు వీటి విలువ కంపెనీ ప్రస్తుత వాల్యుయేషన్ ఆధారంగా ఉంటుంది. ఉద్యోగి ఈ షేర్లను నాలుగు సంవత్సరాల కాలంలో వాయిదాలలో అందుకుంటారు. అతిపెద్ద ప్రమాదం ఏమిటంటే కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఞూూ)లో జాబితా చేయబడితే లేదా పెద్ద కంపెనీ కొనుగోలు చేస్తేనే ఈ షేర్లు అర్థవంతంగా మారతాయి. జరగకపోతే ఆ రూ.5 లక్షల విలువ సున్నాగా మారవచ్చు.

# సెమీకండక్టర్ మిషన్ కోసం రూ.40 వేల కోట్లు





కేంద్ర బడ్జెట్‌లో సెమీకండక్టర్ ఇండియా మిషన్ 2.0కు రూ.40 వేల కోట్లు కేటాయించారు. భారత్‌ను సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా మార్చడమే లక్ష్యం. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, దేశీయంగా చిప్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ఇది కీలక అడుగు. బయోఫార్మా శక్తి పథకానికి రూ.10 వేల కోట్లు కేటాయించారు. ఊహించనట్టుగానే సెమీకండక్టర్ మిషన్ కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించింది. (ఆదివారం) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దేశ సెమీ కండక్టర్ రంగం వృద్ధి కోసం సెమీకండక్టర్ ఇండియా మిషన్ 2.ఓ ప్రకటించారు. భారత్‌ను సెమీకండక్టర్ హబ్‌గా మార్చడంలో భాగంగా రూ.40 వేల కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. అలాగే రూ.10వేల కోట్లతో బయోఫార్మా శక్తి పథకాన్ని మంత్రి ప్రకటించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్‌ను సమర్పించారు. అంతకుముందు బడ్జెట్ పత్రాలను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు కేంద్ర మంత్రి అందజేశారు. కేంద్ర మంత్రివర్గం సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. ఆ తర్వాత ఆర్థిక మంత్రి లోక్ సభలో బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు.సెమీకండక్టర్ మిషన్‌భారత్‌ను సెమీకండక్టర్ మిషన్ (×ూవీ) దేశాన్ని ఎలక్ట్రానిక్స్ తయారీ, డిజైన్ హబ్‌గా మార్చే లక్ష్యంతో రూ.76,000 కోట్ల బడ్జెట్‌తో ?కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక పథకం ప్రారంభించింది. ఇది సెమీకండక్టర్ ఫ్యాబ్‌లు, డిస్‌ప్లే ఫ్యాబ్‌లు, చిప్ డిజైన్ తయారీకి 50 శాతం వరకు ఆర్థిక సహాయం అందిస్తుంది. సెమీకండక్టర్ రంగం వృద్ధి కోసం సెమీకండక్టర్ ఇండియా మిషన్ 2.0 కింద రూ.40,000 కోట్లు కేటాయించారు. భారతదేశంలో సెమీకండక్టర్, డిస్‌ప్లే ఎకో సిస్టమ్ నిర్మించడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం దీని ప్రధాన లక్ష్యం.

## రాజుభాయ్ సినిమాలోని ఆ పాటకు ఎన్నో కష్టాలు పడ్డా



తెలుగు సినిమా ప్రపంచంలో గేయ రచయితగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు సుద్దాల అశోక్ తేజ. దశాబ్దాలుగా ఎన్నో అద్భుతమైన పాటలతో ఆడియన్స్ హృదయాలు గెలుచుకున్నారు. సినీ పాటల ప్రపంచంలో తన ప్రస్థానం అద్భుతంగా, అనూహ్యంగా సాగిందని, ప్రతిరోజూ కొత్త అనుభూతినిస్తుందని అన్నారు. ఉత్సాహం, ఉత్కంఠ, భయం ఉండేవో, సంవత్సరాల తర్వాత కూడా అవే భావనలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నిరంతర ఉత్సాహమే తన పాటల్లో సాంద్రత తగ్గకుండా చూస్తుందని ఆయన నమ్ముతారు. పాటల ప్రయాణంలో ఎప్పుడూ అలసట, లేదా ఇక చాలు అనే భావన రాలేదని అశోక్ తేజ అన్నారు. ఎందుకంటే పాట రాయడం అనేది ఒక ఉద్యోగం కాదని, అది ప్రతి ఒక్క సన్నివేశానికి ఒక కొత్త జీవితాన్ని ప్రసాదిస్తుందని వివరించారు. పాట కేవలం ప్రేక్షకులకో, నటులకో కాదని, రాస్తున్న రచయితకు కూడా ఒక కొత్త జీవితాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. చాలామంది ఇతరులకు జీవితాన్ని ఇస్తామనే భ్రమలో ఉంటారని, కానీ ఒక్కొక్క పాట రచయిత జీవితాన్ని విశ్వరూపంగా తీర్చిదిద్దుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక రోజు అందమైన అమ్మాయి గురించి రాస్తే, మరుసటి రోజు విషాద మరణం గురించి రాయాల్సి ఉంటుందని, ఇలా వైవిధ్యమైన జీవితం ఎంత వైవిధ్యమైందో పాటల క్రియేషన్ కూడా అంతే వైవిధ్యంగా ఉంటుందని తెలిపారు. తన చిన్నతనంలోనే, ఐదవ తరగతిలో ఉన్నప్పుడే పాట తన బాట అని నిర్ణయించుకున్నట్లు అశోక్ తేజ వెల్లడించారు. నటించడం, నాటకాలు రాయడం, ఉపన్యాసాలు ఇవ్వడం వంటి అనేక ఇతర ప్రతిభలు ఉన్నప్పటికీ, ఆయన ప్రాధాన్యత ఎప్పుడూ పాటకే. ఆయన తండ్రి కూడా గేయ రచయిత కావడంతో, ఆయన ఇంట్లో పాట పుట్టకముందే వాతావరణం సిద్ధంగా ఉందని, దాన్ని "గీతావరణం"గా తెలిపారు. ఒక రచయిత తన పేరు చెప్పగానే పాట, పాట చెప్పగానే పేరు గుర్తొచ్చే స్థాయికి చేరుకోవడం చాలా ముఖ్యమని సుద్దాల అశోక్ తేజ అన్నారు. రచయితగా తన సృజనాత్మకతకు నిదర్శనంగా "రాజూ బాయ్" సినిమాలో చేపల గురించి రాసిన పాట గురించి చెప్పుకొచ్చారు. చేపల గురించి అవగాహన లేకపోయినా, అనేక మందికి ఫోన్ చేసి సమాచారం సేకరించి, "కొర్రమీనుకు సోరా చేపకు కళ్యాణం, జిల్లా రొయ్య మొప్ప నంది వైభోగం" వంటి అద్భుతమైన సాహిత్యాన్ని సృష్టించడం తనకు కత్తి మీద సాము లాంటి అనుభవమని పేర్కొన్నారు. ఇలాంటి సవాళ్లను స్వీకరించి, విభిన్నమైన పాటలను అందించడంలోనే నిజమైన సంతృప్తి ఉందని సుద్దాల అశోక్ తేజ తెలిపారు.

## హీరోగా సినిమా తీస్తానని చెప్పి ఆ నిర్మాత చిరంజీవికి హ్యాండ్ ఇచ్చాడట



ప్రతి వ్యక్తిలోనూ అభద్రతాభావం, భవిష్యత్తు గురించి భయం ఉండటం సహజం. సినిమా సెలబ్రిటీలు కూడా దీనికి అతీతులు కారు. ముఖ్యంగా ఎదుగుతున్న దశలో ఉన్న హీరోలకు ఈ భావం మరింత ఎక్కువగా ఉంటుంది. సినీ ఇండస్ట్రీ అనేది కలల ప్రపంచం అయినప్పటికీ, ఇందులోని పోటీ, అనిశ్చితి నటుల జీవితాలను ప్రభావితం చేస్తాయి. మెగాస్టార్ చిరంజీవి తన కెరీర్‌ను చాలా జాగ్రత్తతో ప్రారంభించారట. ఇండస్ట్రీలోని విషాద గాధల గురించి ఆయన చాలా విన్నారు. మద్రాసులోని పాండీ బజార్‌లో తగిన గుర్తింపు, సరైన అవకాశాలు దొరక్క నిరాశలో మునిగిన నటులు ఎక్కువగా ఉంటారని ఆయనకు తెలుసు. అంతేకాకుండా, మద్రాసు వెళ్లిన కొత్తల్లో సిగరెట్లు కాల్చడం, కిళ్లీ వేసుకోవడం వంటి అలవాట్లకు దూరంగా ఉండేవారు. కెరీర్ తొలినాళ్ళలో పారితోషికం విషయంలో కూడా ఆయనకు పెద్దగా పట్టింపు ఉండేది కాదు. నిర్మాతలు ఒక మొత్తం ఇస్తానని చెప్పి, చివరకు రూ.2000 ఇచ్చి సర్దుకోమన్నా, మారు మాట్లాడకుండా తీసుకున్న సందర్భాలు ఆయన జీవితంలో ఎన్నో ఉన్నాయట. ఒకరోజు సత్య చిత్ర సంస్థ నుంచి పిలుపు వచ్చింది. అడవిరాముడు లాంటి విజయవంతమైన చిత్రాన్ని నిర్మించిన పెద్ద సంస్థ కావడంతో, మంచి పాత్ర వస్తుందని ఆశతో వెళ్లారు. అక్కడ సంస్థ అధినేతలలో ఒకరైన సూర్యనారాయణ, హీరో కృష్ణతో కొత్త అల్లుడు అనే చిత్రంలో విలన్ పాత్ర చేయమని చెప్పారు. కైకాల సత్యనారాయణ ప్రధాన విలన్‌గా ఉన్నారని తెలిపారు. అప్పటికే చిరంజీవి ఆరని మంటలు, ఊరికిచ్చిన మాట లాంటి చిత్రాలలో హీరోగా నటిస్తున్నారు. అందుకే విలన్ పత్రాలు వేయడం లేదని చెప్పారట. కానీ సూర్యనారాయణ వదిలిపెట్టలేదు. "మీరు టాలెంట్ ఉన్న ఆర్టిస్ట్, హిందీలో శత్రుఘ్నసిన్హా వంటివారు విలన్ పాత్రలు వేయడం లేదా? పైగా త్వరలోనే మిమ్మల్ని హీరోగా పెట్టి సినిమా చేయాలని మేము అనుకుంటున్నాము," అంటూ నమ్మబలికి ఒప్పించారు. సత్య చిత్ర పెద్ద సంస్థ కావడంతో, రాఘవేంద్ర రావు వంటి దర్శకులతో వారికి పరిచయాలు ఉండటంతో, తాను నో అంటే వారికి చెడుగా చెబుతారేమోనని, అవకాశాలు పోతాయేమోనని చిరంజీవి ఆలోచించరు. త్వరలో హీరోగా సినిమా చేస్తారనే ఆశతో, విలన్ పాత్రకు అంగీకరించారట. కొత్త అల్లుడు చిత్రం పూర్తయింది. ఆ తర్వాత మళ్లీ హీరో కృష్ణతో కొత్తపేట రౌడీ చిత్రాన్ని సత్యనారాయణ, సూర్యనారాయణ ప్రారంభించారు. అందులో గెస్ట్ పాత్ర చేయమని చిరంజీవిని అడిగారు. హీరోగా సినిమా చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు గెస్ట్ పాత్ర వేయమంటారేమిటని చిరంజీవి మనసులో అనుకున్నారట. కానీ సూర్యనారాయణను గట్టిగా ప్రశ్నించలేదట. సూర్యనారాయణ మళ్లీ కొత్తపేట రౌడీలో పాజిటివ్ రోల్ అని, ఒక పాట కూడా ఉంటుందని, ఇది చేయమని, ఆ తర్వాత ఆయన హీరోగా చేయబోయే చిత్రానికి కథ సిద్ధమైందని, వచ్చే ఏడాది క్వీన్ ఎలిజబెత్ సొంత షిప్ బొంబాయి వస్తుందని, దానిలో షూటింగ్ చేయాలని ఇలా కొత్త ఆశలు చూపించి గెస్ట్ రోల్ చేయించారట. చిరంజీవి ఇలా విలన్, గెస్ట్ రోల్స్ చేయడం, ఆయనను హీరోగా పెట్టి సినిమాలు తీస్తున్న ఇతర నిర్మాతల నుంచి విమర్శలు వచ్చాయి. "మిమ్మల్ని హీరోగా మీరేమో విలన్, గెస్ట్ రోల్స్ చేస్తున్నారు, ఇది మా సినిమాలకు దెబ్బ కదా" అని వారు అనేవారట. వారికి నచ్చజెప్పి చిరంజీవి కొత్తపేట రౌడీ చిత్రంలో నటించారట. అయితే, సూర్యనారాయణ చెప్పిన కబుర్లన్నీ అబద్ధమని ఆ సినిమా విడుదలయ్యాక తెలిసింది. ఆయన మోసానికి చిరంజీవి బాధపడ్డారు. ఆపై చిరంజీవి క్రమక్రమంగా మంచి పేరు తెచ్చుకోవడమే కాకుండా.. బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుని.. ఇప్పుడు టాలీవుడ్‌కు పెద్దన్నయ్యగా మారిన సంగతి మనకు తెలిసిందే

## చందమామ వచ్చేసిందిరోయ్ అందంలో తగ్గేదేలే అంటున్న కాజల్




హీరోయిన్ కాజల్ అగర్వాల్ కు ఉన్న క్రేజ్ గురించి తెలిసిందే. లక్ష్మీ కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత తెలుగులో వరుస సినిమాల్లో నటించి స్టార్ డమ్ సంపాదించుకుంది. కెరీర్ ఫాంలో ఉన్నప్పుడే స్నేహితుడిని పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యింది. చాలా కాలం తర్వాత ఇప్పుడు సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. టాలీవుడ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దక్షిణాదిలో టాప్ హీరోయిన్లలలో ఒకరిగా మారిన కాజల్..కెరీర్ ఫాంలో ఉన్నప్పుడే తన స్నేహితుడు గౌతమ్ కిచ్లూని పెళ్లి చేసుకుని సినిమాలకు దూరంగా ఉంది. ఈ దంపతులకు నీల్ కిచ్లూ అనే బాబు ఉన్నారు. టాలీవుడ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దక్షిణాదిలో టాప్ హీరోయిన్లలలో ఒకరిగా మారిన కాజల్..కెరీర్ ఫాంలో ఉన్నప్పుడే తన స్నేహితుడు గౌతమ్ కిచ్లూని పెళ్లి చేసుకుని సినిమాలకు దూరంగా ఉంది. ఈ దంపతులకు నీల్ కిచ్లూ అనే బాబు ఉన్నారు. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉంటున్న కాజల్.. సోషల్ మీడియాలో మాత్రం అందాల గత్తరలేపుతుంది. చాలా కాలం తర్వాత గ్లామర్ లుక్స్ లో ఫోటోస్ షేర్ చేసింది. నాలుగు పదుల వయసులోనూ ఏమాత్రం తగ్గని అందంతో కట్టిపడేస్తుంది కాజల్. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉంటున్న కాజల్.. సోషల్ మీడియాలో మాత్రం అందాల గత్తరలేపుతుంది. చాలా కాలం తర్వాత గ్లామర్ లుక్స్ లో ఫోటోస్ షేర్ చేసింది. నాలుగు పదుల వయసులోనూ ఏమాత్రం తగ్గని అందంతో కట్టిపడేస్తుంది కాజల్. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. లక్ష్మీ కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన కాజల్.. తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత చందమామ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. తెలుగులో ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్, నాగ చైతన్య వంటి స్టార్ హీరోలతో ఎన్నో హిట్స్ చేసింది ఈ అమ్మడు. లక్ష్మీ కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన కాజల్.. తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత చందమామ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. తెలుగులో ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్, నాగ చైతన్య వంటి స్టార్ హీరోలతో ఎన్నో హిట్స్ చేసింది ఈ అమ్మడు. తెలుగుతోపాటు తమిళంలోనూ వరుస హిట్స్ అందుకున్న ఈ అమ్మడు.. ఇప్పుడు సరైన ఆఫర్ కోసం ఎదురుచూస్తుంది. ప్రస్తుతం కాజల్ వయసు 40 సంవత్సరాలు. ఇప్పటికీ ఏమాత్రం తగ్గని అందంతో కట్టిపడేస్తుంది ఈ వయ్యారి. కాజల్ ఒక్క సినిమాకు రూ.2 కోట్లు తీసుకుంటుందని సమాచారం. తెలుగుతోపాటు తమిళంలోనూ వరుస హిట్స్ అందుకున్న ఈ అమ్మడు.. ఇప్పుడు సరైన ఆఫర్ కోసం ఎదురుచూస్తుంది. ప్రస్తుతం కాజల్ వయసు 40 సంవత్సరాలు. ఇప్పటికీ ఏమాత్రం తగ్గని అందంతో కట్టిపడేస్తుంది ఈ వయ్యారి. కాజల్ ఒక్క సినిమాకు రూ.2 కోట్లు తీసుకుంటుందని సమాచారం. నివేదికల ప్రకారం కాజల్ ఆస్తులు దాదాపు రూ.80 కోట్ల వరకు ఉన్నట్లు సమాచారం. అలాగే ఆమె సినిమాలతోపాటు యాడ్స్, బ్రాండ్ ప్రమోషన్స్ ద్వారా భారీగానే సంపాదిస్తుందని టాక్. ఇప్పుడు ఆమె సంవత్సరానికి రూ. 6 కోట్లు తీసుకుంటుందని అంచనా. నివేదికల ప్రకారం కాజల్ ఆస్తులు దాదాపు రూ.80 కోట్ల వరకు ఉన్నట్లు సమాచారం. అలాగే ఆమె సినిమాలతోపాటు యాడ్స్, బ్రాండ్ ప్రమోషన్స్ ద్వారా భారీగానే సంపాదిస్తుందని టాక్. ఇప్పుడు ఆమె సంవత్సరానికి రూ. 6 కోట్లు తీసుకుంటుందని అంచనా.

## హాస్యబ్రహ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు



తెలుగు సినిమా పేరు చెబితే ప్రపంచానికి ముందుగా గుర్తొచ్చే ముఖం ఆయనది. ఆయన తెరపై కనిపిస్తే చాలు, ఒక్క డైలాగ్ కూడా చెప్పకుండానే థియేటర్లు నవ్వులతో దద్దరిల్లిపోతాయి. ఆయన ముఖంలోని హావభావాలు చూసి పరవశించని సినీ ప్రేమికుడు ఉండడు. వెయ్యికి పైగా సినిమాల్లో నటించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్న ఘనత ఆయనది. నవ్వు అనేది ఒక మందు అయితే, ఆ మందును తెలుగు ప్రజలకు కొన్ని దశాబ్దాలుగా ఉచితంగా పంపిణీ చేస్తున్న గొప్ప వైద్యుడు ఆయన. నేటి తరం సోషల్ మీడియా ప్రపంచంలో మీమ్స్ అనేవి ఆయన లేనిదే ఊపిరి పోసుకోలేవు. ఈరోజు(ఫిబ్రవరి 1) పుట్టినరోజు జరుపుకుంటున్న ఆ హాస్య బ్రహ్మ బ్రహ్మానందం ప్రస్థానం గురించి, ఆయన మన జీవితాల్లో నింపిన నవ్వుల గురించి ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లిలో ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బ్రహ్మానందం.. వృత్తిరీత్యా తెలుగు అధ్యాపకుడిగా పనిచేశారు. అయితే ఆయనలో ఉన్న కళాకారుడు ఆయనను వెండితెర వైపు నడిపించింది. జంధ్యాల దర్శకత్వంలో వచ్చిన సినిమాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఆయన, అతి తక్కువ కాలంలోనే టాలీవుడ్‌లో ఒక అనివార్యమైన నటుడిగా ఎదిగారు. బ్రహ్మానందం లేని సినిమా ఊహించుకోవడం కూడా ఒకప్పుడు కష్టంగా ఉండేది. చిన్న పిల్లల నుంచి ముసలి వారి వరకు ప్రతి ఒక్కరూ ఆయన కామెడీకి ఫ్యాన్సే. గిన్నిస్ రికార్డ్స్. ఒక నటుడిగా బ్రహ్మానందం సాధించిన విజయాలు సామాన్యమైనవి కావు. ఒకే భాషలో అత్యధిక సినిమాల్లో నటించిన నటుడిగా ఆయన గిన్నిస్ రికార్డును సొంతం చేసుకున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమకు ఆయన అందించిన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2009లో ఆయనను 'పద్మశ్రీ' పురస్కారంతో సత్కరించింది. ఐదు నంది అవార్డులు, ఆరు ఫిల్మ్ ఫేర్ అవార్డులతో పాటు ఎన్నో పురస్కారాలు ఆయనను వరించాయి. కేవలం హాస్యం మాత్రమే కాకుండా, గుండె బరువు ఎక్కించే ఎమోషనల్ పాత్రల్లో కూడా ఆయన తన నటనతో మెప్పించారు. మీమ్స్ రారాజు. ప్రస్తుత డిజిటల్ యుగంలో బ్రహ్మానందం క్రేజ్ మరో స్థాయికి చేరుకుంది. ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ ఏదైనా సరే.. ఒక ఎమోషన్‌ను వ్యక్తం చేయాలంటే బ్రహ్మానందం మీమ్ ఉండాల్సిందే. ఆయన చేసిన ప్రతి పాత్ర, ప్రతి ఎక్స్‌ప్రెషన్ ఈ రోజు మీమ్స్ రూపంలో మనల్ని నిత్యం పలకరిస్తూనే ఉన్నాయి. గూగుల్‌లో 'తెలుగు కామెడీ' అని వెతికితే వచ్చే మొదటి ఫోటో ఆయనదే కావడం విశేషం. ఎంతమంది కొత్త కమెడియన్లు వచ్చినా బ్రహ్మానందం స్థానం ఎప్పటికీ పదిలం. తగ్గని ఉత్సాహం. వయసు పెరుగుతున్నా బ్రహ్మానందం తనలోని ఉత్సాహాన్ని కోల్పోలేదు. కేవలం నటనకే పరిమితం కాకుండా అద్భుతమైన చిత్రలేఖనంతో కూడా ఆయన అందరినీ ఆశ్చర్యపరుస్తుంటారు. కరోనా సమయంలో ఆయన గీసిన పెన్సిల్ స్కెచ్‌లు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. ఆధ్యాత్మిక చింతనతో పాటు పుస్తక పఠనంపై కూడా ఆయనకు మక్కువ ఎక్కువ. ఇటీవల వచ్చిన సినిమాల్లో కూడా తనదైన ముద్ర వేస్తూ నేటి తరం ప్రేక్షకులను కూడా అలరిస్తున్నారు. నవ్వడం ఒక భోగం, నవ్వించడం ఒక యోగం, నవ్వలేకపోవడం ఒక రోగం అని పెద్దలు చెబుతుంటారు. ఆ యోగాన్ని అందిపుచ్చుకుని కోట్లాది మందిని నవ్విస్తున్న బ్రహ్మానందానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం మన బాధ్యత. ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, మరెన్నో పాత్రలతో మనల్ని అలరించాలని కోరుకుందాం.

## క్లింకారకు ప్రమోషన్ మీ అన్నయ్య వెయిటింగ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మరోసారి తండ్రైన సంగతి తెలిసిందే. ఆయన భార్య ఉపాసన శనివారం పండంటి కవలలకు జన్మినిచ్చింది. రామ్ చరణ్, ఉపాసన దంపతులకు బాబు, పాప జన్మించారని.. తమ ఇంట్లో ఆనందం డబుల్ అయ్యిందంటూ మెగాస్టార్ చిరంజీవి ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. దీంతో మెగా ఫ్యామిలీతోపాటు ఫ్యాన్స్ సైతం సంతోషంలో మునిగిపోయారు. చిరంజీవి, రామ్ చరణ్ దంపతులకు అభిమానులు, సినీప్రముఖులు విషెస్ తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే హీరో రామ్ చరణ్ దంపతులకు మెగా కోడలు.. వరుణ్ తేజ్ సతీమణి లావణ్య త్రిపాఠి అభినందనులు తెలియజేశారు. ట్వీన్స్ కు జన్మనిచ్చిన ఉపాసనకు కంగ్రాట్స్ తెలిపారు. "హాయ్ చిట్టి కవలలు.. ఈ ప్రపంచంలోకి మీకు స్వాగతం.. ఇప్పటికే మిమ్మల్నీ అందరూ ప్రేమిస్తున్నారు. క్లింకారకు ఇప్పుడు అఫీషియల్ గా అక్కగా ప్రమోషన్ వచ్చింది. మీతోపాటు పెరిగేందుకు.. అల్లరి చేసేందుకు మీ అన్నయ్య వాయువ్ ఎదురుచూస్తున్నాడు" అంటూ పోస్ట్ చేసింది. ప్రస్తుతం లావణ్య చేసిన పోస్ట్ నెట్టింట వైరలవుతుంది. లావణ్య త్రిపాఠి, హీరో వరుణ్ తేజ్ కొన్నాళ్లు ప్రేమలో ఉండి పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ దంపతులకు గతేడాది బాబు జన్మించగా.. వాయువ్ అని నామకరణం చేశారు. మరోవైపు రామ్ చరణ్, ఉపాసన దంపతులకు చిరు పెద్ద కుమార్తె సుష్మిత కొణిదెల శుభాకాంక్షలు తెలిపారు. 2026 సంవత్సరం ప్రారంభం నుంచే తమ కుటుంబానికి ఆనందాన్ని తెచ్చిందని.. చరణ్, ఉపాసనలు తనను మరోసారి అత్తయ్యను చేశారని అన్నారు. ఈసారి తమ ఆనందం రెట్టింపుగా ఉందని సుష్మిత తెలిపారు.

## ఆ ఒక్క సినిమాలో చేసిన పాత్ర వల్లే సినిమాలకు దూరమయ్యా



టాలీవుడ్ నటి రాశి తన వృత్తి పట్ల అంకితభావాన్ని, అభిమానులతో తనకున్న అనుబంధంపై ఇటీవల ఇంటర్వ్యూలో కీలక విషయాలను పంచుకున్నారు. తన దృష్టిలో మేకప్ వేసుకున్న తర్వాత కెమెరా ముందు నిలబడినప్పుడు రాశి అనే వ్యక్తి కనపడకూడదు. కేవలం తాను పోషించే పాత్ర మాత్రమే కనిపించాలని ఆమె పేర్కొన్నారు. ఇది తన వృత్తికి తాను ఇచ్చే గౌరవమని, కళామతల్లిని పూజించడమే కళాకారులందరి లక్ష్యమని ఆమె తెలిపారు. తాను విలన్ పాత్ర పోషించినప్పుడు.. ఒక 40 ఏళ్ల అభిమానికి జ్వరం వచ్చిందని, ఇది తనకు ఆ తర్వాత తెలిసిందని ఆమె అన్నారు. తన వల్ల ఎవరైనా నవ్వాలి, సంతోషంగా ఉండాలి తప్ప, తన పాత్ర కారణంగా ఒక వ్యక్తి జ్వరంతో బాధపడటం తనను ఎంతగానో కలచివేసిందని రాశి వివరించారు. ఈ సంఘటన తర్వాత, విలన్ పాత్రలతో పాటు సినిమాల నుంచి పక్కకు తప్పుకోవాలని తాను నిర్ణయించుకున్నానని తెలిపింది. తనను కలవాలని ఆశించిన ఇద్దరు మహిళా అభిమానులతో జరిగిన మీటింగ్ గురించి ఆమె పంచుకున్నారు. డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లోని ఒక స్నేహితుడు ఈ విషయాన్ని తనకు చెప్పాడని, తాను లంచ్‌కి వెళుతున్న ఒక చిన్న ఫంక్షన్‌కి వారిని రమ్మని చెప్పానని రాశి తెలిపారు. ఆ అభిమానులు కారులో రాగా, వారిలో 50 ఏళ్లు పైబడిన ఒక వృద్ధురాలు తనను చూడగానే వణికిపోయి, కన్నీళ్లు పెట్టుకుందని ఆమె వివరించారు. ఆ అభిమాని 'స్నేహితులు' సినిమా నుంచి తనను చూడాలని ఎదురుచూస్తున్న చెన్నైకి చెందిన గైనకాలజిస్ట్ అని రాశి అన్నారు. తన పట్ల అభిమానులకున్న ఈ ప్రేమను చూసి తాను కంగారుపడ్డానని, వారిని కూర్చోబెట్టి మంచి నీళ్లు ఇచ్చానని ఆమె తెలిపారు. ఆ అభిమాని ఆనందంతో ఫోటో తీయడానికి తెచ్చిన ఫోన్ సైతం వణుకుతూ పట్టుకుందని ఆమె పేర్కొన్నారు. ఆ అభిమాని ఒక శారీని బహుమతిగా తెచ్చారని, అభిమానులకు వృత్తి అడ్డు రాదని, వారి భావోద్వేగాలు నిజమైనవని ఈ ఘటనలు నిరూపించాయని రాశి అన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com